TGTEL/26/A0372

# మన మహతి న్యూస్
## తెలుగు దిన పత్రిక

ఎడిటర్ :డాక్టర్. ప్రకాష్ జాదవ్ | శనివారం జూలై 18, 2026 | సంపుటి : 01 సంచిక : 164 | పేజీలు 5 వెల-2/- MANAMAHATINEWS.COM

# 2014కు ముందు ఇలా జరిగితే..

## రైల్వేలు కుప్పకూలేవి: మోదీ



- 2014కు ముందు ఇలాంటి సంక్షోభం వచ్చి ఉంటే రైల్వేలు కుప్పకూలేవని మోదీ వ్యాఖ్య.
- హరియాణాలోని జింద్‌లో తొలి హైడ్రోజన్ రైలును ప్రారంభించిన ప్రధాని.
- 21వ శతాబ్దపు రైల్వే హైడ్రోజన్ శక్తితో ముందుకు సాగుతోందని వ్యాఖ్య.
- దేశీయ సాంకేతికతతో హైడ్రోజన్ రైలును అభివృద్ధి చేశామని వెల్లడి.
- గల్ఫ్ ఉద్రిక్తతల మధ్య ఇంధన ప్రత్యామ్నాయాలపై భారత్ దృష్టి.
- చమురు దిగుమతులపై ఆధారాన్ని తగ్గించే దిశగా కీలక అడుగు.
- 2030 కామన్‌వెల్త్ గేమ్స్‌కు భారత్ సిద్ధమవుతోందని మోదీ.
- 2036 ఒలింపిక్స్ నిర్వహించాలనే లక్ష్యాన్ని ప్రధాని ప్రకటించారు.
- క్రీడాకారులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తామని హామీ.

పశ్చిమాసియా ఉద్రిక్తతలను ఉద్దేశించి ప్రధాని నరేంద్రమోదీ (గ్రావీ వీశీబు) కీలక వ్యాఖ్యలు చేశారు. గల్ఫ్ సంక్షోభాన్ని తమ ప్రభుత్వం సమర్థవంతంగా ఎదుర్కొందని వెల్లడించారు. 2014కు ముందు ఈ పరిస్థితి వచ్చి ఉంటే.. దేశ రైల్వే వ్యవస్థ కుప్పకూలి ఉండేదన్నారు. అప్పట్లో చాలా వరకు రైళ్లు డీజిల్‌తోనే నడిచేవని పేర్కొన్నారు. శుక్రవారం హరియాణాలోని జింద్ రైల్వే స్టేషన్‌లో దేశంలోనే తొలిసారిగా హైడ్రోజన్‌తో నడిచే రైలు ను ప్రారంభించిన అనంతరం ఆయన మాట్లాడారు.

"మనం రైల్వేల చరిత్రను పరిశీలిస్తే.. 19వ శతాబ్దంలో ఆవిరియంత్రం ఆధారంగా నడిచేవి. 20వ శతాబ్దంలో డీజిల్, విద్యుత్ శక్తి ఇంధనంగా ఉండగా.. 21వ శతాబ్దపు రైల్వే హైడ్రోజన్ శక్తితో నడుస్తోంది. ఈ రోజు ప్రారంభించిన రైలును దేశీయంగా తీర్చిదిద్దారు" అని మోదీ వెల్లడించారు. అమెరికా-ఇరాన్ ఉద్రిక్తతల కారణంగా హర్మూజ్‌లో ఇంధన నౌకల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడుతోంది. అంతర్జాతీయంగా ముడి చమురు ధరలు భగ్గుమంటున్నాయి. చమురు దిగుమతులపైనే ప్రధానంగా ఆధారపడిన భారత్‌లో ఆ ప్రభావం కనిపిస్తోంది. ఈ నేపథ్యంలో దేశంలో హైడ్రోజన్ రైలు ప్రారంభం కావడం ప్రాధాన్యత సంతరించుకుంది.


భారత్‌లో ఒలింపిక్ క్రీడలు నిర్వహించేందుకు మోదీ ప్రభుత్వం సంసిద్ధమవుతుతోంది. 2036లోనే ఈ క్రీడలు నిర్వహించాలనుకుంటున్నట్లు ప్రధాని ఆకాంక్ష వ్యక్తం చేశారు. దానికి ముందు 2030లో కామన్‌వెల్త్ గేమ్స్‌కు ఆతిథ్యం ఇచ్చేందుకు దేశం సిద్ధమవుతున్నట్లు చెప్పారు. ఈ నేపథ్యంలో క్రీడాకారులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు.

- పేజి 2లో ▶

# అంతరిక్షంలోకి ప్రధాని మోదీ పోస్టుకార్డ్..

### ఏం రాశారంటే?





దేశంలోనే తొలిసారి ప్రైవేట్‌గా అభివృద్ధి చేసిన ఆర్బిటాల్ రాకెట్ విక్రమ్-1ప్రయోగానికి రంగం సిద్ధమైంది. 'మిషన్ ఆగమన్' పేరిట జులై 18న ఈ ప్రయోగం నిర్వహించనున్నట్లు స్కైరూట్ ఏరోస్పేస్ ప్రకటించింది. ఈ ప్రయోగంలో భాగంగా అంతరిక్షంలోకి ప్రధాని మోదీ రాసిన పోస్టుకార్డ్‌ను కూడా తీసుకువెళ్లనున్నారు. దీనిపై మోదీ స్వహస్తాలతో 'వందేమాతరం' అనే పదాన్ని రాశారు. ఆయన సందేశంతో పాటు స్కైరూట్ బృంద సభ్యులు, మాజీ ఇస్రో ఛైర్మన్‌లు, భారతీయ వ్యోమగాములు, పెట్టుబడిదారులు, శాస్త్రవేత్తలు రాసిన డజన్ల కొద్దీ పోస్ట్‌కార్డులు కూడా అంతరిక్షంలోకి పంపనున్నారు. అంతరిక్ష రంగంలో దేశ అభివృద్ధికి దోహదపడిన వ్యక్తులను గౌరవించడమే ఈ చర్యల వెనుక ఉద్దేశమని స్కైరూట్ తెలిపింది. పేజి 2లో ▶

## ఓటరు జాబితా నుంచి తొలగిస్తే..

### పౌరసత్వం కోల్పోయినట్టు కాదు!



ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ కు సంబంధించి సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. ఓటరు జాబితాలో పేరు తొలగించినంత మాత్రాన పౌరసత్వం కోల్పోయినట్లు కాదని వ్యాఖ్యానించింది. అంతేకాదు.. ఈ జాబితా నుంచి తొలగించబడిన వ్యక్తులకు సంక్షేమ పథకాలను నిరాకరించవచ్చా? లేదా? అన్న విషయాన్ని పరిశీలిస్తామని తెలిపింది. పేజి 2లో ▶

## భూమి కొన్నంత మాత్రాన..

### పౌరుడిగా పరిగణించలేం: హైకోర్టు



భూమి కొన్నంత మాత్రాన.. ఈ దేశ పౌరుడిగా పరిగణించలేమని కలకత్తా హైకోర్టు తెలిపింది. చొరబాటు ఆరోపణలతో అరెస్టైన ఓ వ్యక్తి.. తాను బెంగాల్‌లో భూమి కొనుగోలు చేశానని, ఈ దేశ పౌరుడినేనంటూ పేర్కొన్నాడు. ఇందుకు సంబంధించిన పిటిషన్‌ను విచారించిన న్యాయస్థానం.. అతడి వాదనను తోసిపుచ్చింది. పేజి 2లో ▶

# నగదు రహిత చికిత్సలు..



హైదరాబాద్: నగదు రహిత చికిత్స పథకాన్ని అందించాలని ఉద్యోగులు ఎన్నో ఏళ్లుగా అడుగుతున్నారని తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. పదేళ్లు అధికారంలో ఉన్నా బీఆర్ఎస్ ప్రభుత్వం పట్టించుకోలేదని విమర్శించారు. ప్రభుత్వ ఉద్యోగుల నూతన ఆరోగ్య పథకం(ఈహెచ్ఎస్) పోర్టల్‌ను వైద్యారోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ, ఉద్యోగ సంఘాల నేతలతో కలిసి భట్టి విక్రమార్క ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. - పేజి 2లో ▶

# ధరణి లావాదేవీలపై విచారణకు 'సిట్'..

## తెలంగాణ క్యాబినెట్ నిర్ణయం



హైదరాబాద్: సీఎం రేవంత్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన తెలంగాణ మంత్రివర్గ సమావేశం ముగిసింది. క్యాబినెట్ భేటీలో పలు కీలక నిర్ణయాలకు ఆమోదం తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో జరిగిన ధరణి లావాదేవీలపై సమగ్ర విచారణ జరపాలని మంత్రివర్గం నిర్ణయించింది. వివిధ శాఖల అధికారులు, నిపుణులతో ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) ఏర్పాటు చేయాలని సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు. గ్రామ పంచాయతీల సొంత ఆదాయం పంచాయతీ ఖాతాలోనే జమ చేయాలనే నిర్ణయానికి క్యాబినెట్ ఆమోదం తెలిపింది.

భేటీ ముగిసిన అనంతరం మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి మీడియాకు వివరాలు వెల్లడించారు. సహచర మంత్రులు పొన్నం ప్రభాకర్, జూపల్లి కృష్ణారావు, అడ్లూరి లక్ష్మణ్‌కుమార్‌తో కలిసి ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో వర్షాభావ పరిస్థితులపై క్యాబినెట్ ఆందోళన వ్యక్తం చేసిందని పొంగులేటి తెలిపారు.



2లో..

# దేవాదాయ శాఖలో అరుదైన ఘట్టం



- రవీంద్రభారతి వేదికగా మయంత్రి కొండా సురుఖ అందచేత
- దేవాలయాల అభివృద్ధికి ప్రత్యేక కృషి చేస్తున్నామన్న మంత్రి
- వర్షాల కోసం ఆలయాల్లో వరుణయాగం నిర్వహణకు సంకల్పం

దేవాలయం అనేది భారతీయ సంస్కృతి, సంప్రదాయాలు, వైదిక విజ్ఞానానికి, ధర్మ పరిరక్షణకు కేంద్రంగా నిలిచే పవిత్ర క్షేత్రమని దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. అలాంటి దేవాలయాల వైభవాన్ని పరిరక్షించే బాధ్యతను నిర్వర్తించే అర్చకులు, వేదపండితులు, పరిచారకులు, వాయిద్య కళాకారులు, దేవాలయ వంట సిబ్బంది సేవలు అత్యంత పవిత్రమైనవని మంత్రి సురేఖ పేర్కొన్నారు. ఎంతో అదృష్టం చేసుకుంటేగానీ దేవుని సేవలో తరించే భాగ్యం దక్కదని మంత్రి సురేఖ అన్నారు. శుక్రవారం హైదరాబాద్‌లోని రవీంద్ర భారతిలో 191 మంది మతపరమైన ఉద్యోగుల నియామక ఉత్తర్వుల అందజేత కార్యక్రమంలో - పేజి 2లో ▶

# మంథనిలో న్యాక్ స్కిల్ డెవలెప్ మెంట్ సెంటర్...

- భవన నిర్మాణానికి రూ.20 కోట్లు మంజూరు
- సీఎం రేవంత్ రెడ్డి, కోమటిరెడ్డికి మంత్రి శ్రీధర్ బాబు కృతజ్ఞతలు



పెద్దపల్లి జిల్లా మంథనిలో నేషనల్ అకాడమీ ఆఫ్ కన్స్ట్రక్షన్ (ఎన్ఏసీ) స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్‌ను ఏర్పాటు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ముందుకొచ్చింది. ఈ కేంద్ర భవన నిర్మాణానికి రూ.20 కోట్లు మంజూరు చేసింది. ఈ మేరకు రవాణా, రోడ్లు, భవనాల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్ రాజ్ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు.

- పేజి 2లో ▶

# పొగాకు కొనుగోళ్లు వేగవంతం చేయాలి



- వర్జీనియా పొగాకు కొనుగోళ్లు వేగవంతం చేసి రైతులకు మరింత గిట్టుబాటు ధర కల్పించాలి
- కంపెనీలతో చర్చించి ధరలు పెరిగేలా టొబాకో బోర్డు తగిన చర్యలు తీసుకోవాలి
- తక్కువ నాణ్యత గల పొగాకు సాగు చేసిన రైతులకు కూడా నష్టం లేకుండా చూడాలి
- 2026-27లో ఉత్పత్తిని సుమారు 81 మిలియన్ కిలోలకు పరిమితం చేసేలా అవగాహన
- పొగాకు కొనుగోళ్ల పురోగతిపై టెలికాన్ఫరెన్స్ నిర్వహించిన మంత్రి అచ్చెన్నాయుడు

2లో

# సంపాదకీయం

## సీఎస్‌డీఎస్ భవిష్యత్తేమిటి?

ఉన్నత విద్యా సంస్థలకు వ్యతిరేకంగా కూడా బుల్డోజర్ న్యాయం అమలవుతోంది! న్యూఢిల్లీలోని 'అభివృద్ధి చెందుతున్న సమాజాల అధ్యయన కేంద్రం' (సెంటర్ ఫర్ ది స్టడీ ఆఫ్ డెవెలపింగ్ సొసైటీస్-- సీఎస్‌డీఎస్)కు ప్రభుత్వ ఆర్థిక సహాయంలో భారీ కోత విధించేందుకు ప్రభుత్వం పూనుకున్నట్టు ఈ నెల 10న వార్తలు వెలువడ్డాయి. సీఎస్‌డీఎస్ ఉనికిని రూపుమాపేందుకే ఆర్థిక సహాయం నిలిపివేతకు ప్రభుత్వం పూనుకున్నదనడంలో సందేహం లేదు.

బుల్డోజర్ న్యాయంలో వలే ఇక్కడ కూడా చట్ట నియమాలను తలకిందులు చేయడం జరిగింది. నేర న్యాయ నిర్ణయం (క్రిమినల్ జస్టిస్) ఒక నిర్దిష్ట క్రమంలో ఉంటుంది: ఒక నేరం సంభవిస్తుంది; దానికి రుజువులు లభిస్తాయి; అవి సంశయాత్మకంగా ఉంటాయి; సంశయాలు విచారణకు దారి తీస్తాయి; విచారణ నేర నిర్ధారణకు, శిక్షకు దోహదం చేస్తుంది. సీఎస్‌డీఎస్ విషయంలో ఈ ప్రక్రియ ముందుగానే గుర్తించిన అపరాధిపై బహిరంగంగా నేరారోపణతో ప్రారంభమయింది. న్యాయ సమర్థనకు అవసరమైన సాకులు సృష్టించారు. శిక్షను ఇంకా అమలుపరచకపోయినా ముందుగానే నిర్ణయమయింది. సామాజిక శాస్త్రాల అధ్యయనం, పరిశోధనలతో సంబంధమున్న సంస్థలు, వ్యక్తులు అందరికీ హెచ్చరికగా ఉండేలా ఆ శిక్ష విస్తృత ప్రభావశీలంగా ఉంటుంది.

భారతీయ వైజ్ఞానిక శాస్త్రాలకు ముంబైలోని టాటా ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఫండమెంటల్ రీసెర్చ్ (టీఐఎఫ్ఆర్), బెంగళూరులోని ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ సైన్సెస్ (ఐఐఎస్‌సీ) ఎలాంటివో భారతీయ సామాజిక శాస్త్రాలకు సీఎస్‌డీఎస్ అలాంటిది. దేశంలోను, విశాల ప్రపంచంలోను అగ్రశ్రేణి మేధావిగా సుప్రసిద్ధుడైన రజనీ కొఠారి 1963లో స్థాపించిన ఈ ఉన్నత విద్యాసంస్థలో స్వతంత్ర భారతదేశ మొదటి రెండు తరాల విఖ్యాత సామాజిక శాస్త్రవేత్తలు ఎందరో అధ్యాపకులుగా ఉన్నారు. ఆర్థికవేత్తలు, ప్రస్తుత అధ్యాపకులను మినహాయిస్తే ఆ ప్రముఖుల జాబితాలో అశీస్ నంది, డి.ఎల్ శేథ్, రామాశ్రయ్ రాయ్, గోపాల్ కృష్ణ, బషీరుద్దీన్ అహ్మద్, గిరి దేశింగ్‌కార్, సుధీర్ కాకర్, శివ్ విశ్వనాథన్, హర్ష్ సేథీ, సురేశ్ శర్మ, డి.ఆర్ నాగరాజ్, వి.బి సింగ్, రాజీవ్ భార్గవ, షయిల్ మాయారామ్, ఆదిత్య నిగమ్, అభయ్ దూబె తదితర మేధా దిగ్గజాలు ఉన్నారు. ఇంకా సుఖ్మోయ్ చక్రవర్తి, టి.ఎన్ మదన్, దీపక్ నయ్యర్, జేపీఎస్ ఓబరాయ్, మనోరంజన్ మొహంతి, పాట్రిషియా ఓబరాయ్, సుహాస్ పల్శీకర్ మొదలైన పండిత ప్రకాండులు కూడా సీఎస్‌డీఎస్ విస్తృత విద్యా కుటుంబంలోని వారే. రాజకీయాలు, సమాజం, సంస్కృతిపై మనదేశంలోను, ప్రపంచవ్యాప్తంగాను మేధా చర్చలలో సీఎస్‌డీఎస్ ఎందుకు ఒక ముఖ్య కేంద్రంగా ఉన్నదో ప్రస్తావిత అధ్యాపకుల జాబితా విశదం చేస్తుంది.

ప్రచ్ఛన్నయుద్ధ కాల సైద్ధాంతిక సమరంలో సీఎస్‌డీఎస్ ఒక మార్క్సిస్టేతర ఆలోచనా స్రవంతికి పేరుపొందింది. మార్క్సిస్టు భావజాలాన్ని అదెప్పుడూ వ్యతిరేకించలేదు. సామాజిక శాస్త్రాలను వలసవాద ఆలోచనలు, ప్రభావాల నుంచి విముక్తం చేసే అజెండా సీఎస్‌డీఎస్ మేధా ప్రస్థానంలో ఒక ముఖ్య భాగం. భారతీయ భాషలలో సామాజిక శాస్త్రాల అధ్యయనానికి పథ నిర్దేశం చేసింది కూడా సీఎస్‌డీఎస్ కావడం విశేషం. 1970 దశకంలో ఇందిర విధించిన ఎమర్జెన్సీని సీఎస్‌డీఎస్ తీవ్రంగా ప్రతిఘటించింది. అయితే 2014 నుంచి మారిన రాజకీయ పరిస్థితులలో ఈ సంస్థ ఉద్దేశపూర్వకంగానే తన రాజకీయ కార్యకలాపాలను తగ్గించుకున్నది.

సీఎస్‌డీఎస్‌ను బుల్డోజర్ దాడికి ఎందుకు ఎంపిక చేసుకున్నారో అర్థం చేసుకోవడం కష్టం. భారత ప్రజాస్వామ్య రాజకీయాలు, ఓటింగ్ ప్రవర్తనను అధ్యయనం చేసేందుకు 1997లో సీఎస్‌డీఎస్ ప్రారంభించిన లోక్‌నీతి కార్యక్రమమే ప్రధాన

## మక్తల్ లో 19.న. ఆదివారం సైక్లింగ్ కూటిలు. అందరికీ ఆహ్వానం

మన మహతి న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా. మక్తల్ నియోజకవర్గం.



తెలంగాణ రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ వారి ఆదేశాల మేరకు, నారాయణపేట జిల్లా సైకిలింగ్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బి.గోపాలం ఆధ్వర్యంలో ఈ నెల 19న ఆదివారం ఉదయం 9 గంటలకు మక్తల్ ఎల్లమ్మ కుంట కొత్త గార్లపల్లి రోడ్డులో14 ,15 ,16 సంవత్సరాల బాలురకు మాత్రమే, పోటీలు నిర్వహిస్తున్నామని,వీరు 2010 జూలై నుండి 2012 జూన్ మధ్యన జన్మించిన అర్హులు అయిన వారు మాత్రమే హైద్రాబాద్ లో గల వేలోడ్రమ్ ( వెలో డ్రోమ్ ) సైకిలింగ్ అకాడమీ లో ప్రవేశం కొరకు, నిర్వహించె సైకిలింగ్ పోటీల లో పాల్గొనలని జిల్లా సైకిలింగ్ అధ్యక్షుడు తాన్ సింగ్, జిల్లా ప్రధాన కార్యదర్శి బి.గోపాలం తెలిపారు. ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాలోని ఆసక్తిగల బాలురు బోనోఫైడ్, సొంత సైకిల్ తో, క్రీడా దుస్తులు ధరించి పాల్గొనాలని వారు తెలిపారు. సైకిలింగ్ పోటీలలో క్రీడా ప్రతిభను చాటిన బాలురను ( సైకిలింగ్ రైడర్స్ ) ను ఎంపిక చేసి, ఈనెల 20 న హైదరాబాద్ ఉస్మానియా యూనివర్సిటీ లో గల వేలోడ్రమ్ ( వెలో డ్రోమ్ ) సైకిలింగ్ అకాడమీలో, తెలంగాణ సైకిలింగ్ కోచ్ విజయభాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో జరుగు రాష్ట్రస్థాయి ఎంపికలకు పంపుతామని బి.గోపాలం తెలిపారు. ఈ ప్రెస్ మీట్ లో చైర్మన్ డాక్టర్ మణికంఠ గౌడ్, ఉపాధ్యక్షుడు జి .శివకుమార్, నిర్వాహణ కార్యదర్శి లు అమ్రేష్ ,దామోదర్ పాల్గొన్నారు. మిగతా వివరాలకు సెల్ నంబర్ 77 02 71 31 39 ను సంప్రదించగలరు.

## ధరణి లావాదేవీలపై విచారణకు 'సిట్'..

మొదటిపేజీ తరువాయి

ఎల్‌నినో ప్రభావంతో 30 శాతానికి మించి వర్షాలు పడలేదన్నారు. "తాగు, సాగునీరు, విద్యుత్‌కు సమస్యలు రాకుండా చర్యలు చేపట్టాలని మంత్రివర్గం నిర్ణయించింది. ఈనెల 20న జిల్లాల్లో ఇన్‌ఛార్జ్ మంత్రుల నేతృత్వంలో సమావేశాలు జరుగుతాయి. ఆ నివేదికలు వచ్చిన తర్వాత సీఎం రేవంత్ సమీక్షిస్తారు. కేంద్ర ప్రభుత్వానికీ నివేదిక పంపి మద్దతు కోరతాం. రైతులు ప్రత్యామ్నాయ పంటలు వేయాలి. దీనిపై రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డి నేతృత్వంలో రైతులకు అవగాహన కల్పించాలని నిర్ణయించాం.

ధరణిపై సమగ్ర విచారణకు ప్రత్యేక విచారణ బృందం ఏర్పాటు చేయాలని క్యాబినెట్ నిర్ణయం తీసుకుంది. ధరణి పోర్టల్ టెండర్ ప్రక్రియ నుంచి భూభారతి ఏర్పాటు వరకు క్షుణ్ణంగా విచారణ జరుగుతుంది. ధరణితో వచ్చిన ఇబ్బందులపై మంత్రివర్గ సమావేశంలో చర్చించాం. టెండర్ ప్రక్రియ కోసం ప్రత్యేక చట్టం, విధివిధానాల సిఫార్సుకు నిపుణులతో కమిటీ ఏర్పాటు చేయాలని నిర్ణయించాం. మున్సిపాలిటీలు, కార్పొరేషన్లలో ట్రాన్స్‌జెండర్‌ను కో-ఆప్షన్ సభ్యులుగా నియమించేందుకు క్యాబినెట్ ఆమోదం తెలిపింది. చిన్న కాళేశ్వరం ప్రాజెక్టును గత ప్రభుత్వం విస్మరించింది. ఆ ప్రాజెక్టులో మిగిలిన పనులకు డీపీఆర్ తయారు చేయాలని నిర్ణయం తీసుకున్నాం" అని పొంగులేటి వివరించారు.

# రాష్ట్రాభివృద్ధిలో బ్యాంకులు భాగస్వామ్యం కావాలి




పల్నాడు జిల్లా నరసరావుపేటలో కేంద్ర ఆర్థిక శాఖ, ప్రభుత్వ రంగ బ్యాంకులు సంయుక్తంగా నిర్వహించిన మెగా రుణమేళా కార్యక్రమానికి కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌తో కలిసి ముఖ్యమంత్రి హాజరయ్యారు.

**మెగా రుణమేళా వివరాలు**

పల్నాడు జిల్లాలో 1,03,246 మంది లబ్ధిదారులకు రూ.3,216 కోట్ల రుణాలను అందజేశారు. ఇందులో భాగంగా 15 వేల మంది డ్వాక్రా మహిళలకు, 13,355 మంది పారిశ్రామికవేత్తలకు రుణాలు పంపిణీ చేశారు. అనంతరం ముఖ్యమంత్రి మాట్లాడుతూ పారిశ్రామికవేత్తలుగా మారడానికి పల్నాడు చిరునామా కావాలని, పల్నాడు పౌరుషానికి శక్తివంతమైన ఆయుధం ఇస్తున్నామని అన్నారు. క్రెడిట్ అవుట్ రీచ్ కార్యక్రమం నిర్వహిస్తున్న అందరికీ అభినందనలు తెలిపారు. రైతులు, విద్యార్థులు, డ్వాక్రా సంఘాల మహిళలు ఇలా అర్హులైన వారందరికీ రుణం అందించటమే లక్ష్యమని స్పష్టం చేశారు.

**కేంద్ర ప్రభుత్వ ఆర్థిక సహకారం**

మహిళా సాధికారతకు ఈ క్రెడిట్ అవుట్ రీచ్ ద్వారా ప్రయోజనాలు చేకూరుతాయని సీఎం వివరించారు. కేంద్ర సహకారంతో అమరావతి, పోలవరం, విశాఖ ఉక్కు ఆకాంక్షలు నెరవేరాయన్నారు. వీబీజీ రామ్ జీ కింద కేంద్రం నుంచి రూ.7,707 కోట్లు రాష్ట్రానికి వస్తుందని పేర్కొన్నారు. రాయలసీమను హార్టీ కల్చర్ హబ్ గా మార్చేందుకు కేంద్రం రూ.40 వేల కోట్లు ఆర్థిక సహకారం అందిస్తుందని, ప్రైవేటు పెట్టుబడులతో కలిపి ఈ ప్రాంతాన్ని ఉద్యాన హబ్ గా మారుస్తామని తెలిపారు. మహిళలందరికీ కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఆదర్శంగా నిలుస్తున్నారని కొనియాడారు.

**బ్యాంకింగ్ రంగ సంస్కరణలు**

దేశంలో 10 లక్షల డ్వాక్రా సంఘాలు రూ.29 వేల కోట్ల పొదుపుతో దేశంలోనే మేటిగా నిలిచాయని చంద్రబాబు కొనియాడారు. రుణాల రీ పేమెంట్ లో 99.5 శాతంతో డ్వాక్రా మహిళలు అగ్రస్థానంలో ఉన్నారన్నారు. వారందరినీ మహిళా వ్యాపారవేత్తలుగా మార్చేందుకు వన్ ఫ్యామిలీ వన్ ఎంట్రప్రెన్యూర్ కార్యక్రమం చేపట్టామని చెప్పారు. బ్యాంకింగ్ లో నిర్మలా సీతారామన్ చాలా సంస్కరణలు తీసుకొచ్చారని, నష్టాల్లో ఉన్న చిన్న బ్యాంకులను విలీనం చేసి సమర్థ బ్యాంకింగ్ వ్యవస్థకు దోహదం చేశారని కొనియాడారు. డిజిటల్ బ్యాంకింగ్ విప్లవం, జన్ ధన్ యోజన, జీఎస్టీ శ్లాబ్ ల కుదింపుతో పారదర్శక విధానం తెచ్చారని తెలిపారు.

**ప్రతి గ్రామానికి బ్యాంకింగ్ సేవలు**

కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ మాట్లాడుతూ దేశంలోని ప్రతి గ్రామంలోనూ బ్యాంకింగ్ సేవలు అందుబాటులో ఉండాలన్నదే ప్రధాని నరేంద్ర మోదీ సంకల్పమని తెలిపారు. తాను ఆర్థిక మంత్రిగా బాధ్యతలు చేపట్టే సమయానికి బ్యాంకులు ఎన్‌పీఏల సమస్యలతో ఇబ్బందుల్లో ఉండేవని, చిన్న వ్యాపారులు అప్పులు దొరక్క నష్టపోయేవారని గుర్తుచేశారు. చిన్న వ్యాపారుల ఆర్థిక కష్టాలను గుర్తించిన ప్రధాని మోదీ, ప్రభుత్వమే గ్యారెంటీ ఇచ్చి బ్యాంకుల ద్వారా వారికి సులభంగా రుణాలు అందేలా పథకాలు తెచ్చారని వివరించారు. నేడు బ్యాంకులు స్వయంగా వ్యాపారుల చెంతకే వచ్చి రుణాలు ఇస్తున్నాయని ఆమె సంతోషం వ్యక్తం చేశారు.

**ఆసుపత్రికి అంబులెన్స్ పంపిణీ**

ఈ మెగా రుణమేళాలో భాగంగా లబ్ధిదారులకు ముఖ్యమంత్రి, కేంద్ర మంత్రి రుణ మంజూరు పత్రాలను, చెక్కులను అందజేశారు. యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రూ.42.16 లక్షల విలువైన అంబులెన్స్‌ను పిడుగురాళ్ల ప్రభుత్వ ఆస్పత్రికి అందించింది. అలాగే నాబార్డు సౌజన్యంతో డీసీసీబీకి రూ.25 లక్షల విలువైన 2 మొబైల్ డెమో వ్యాన్లు, పర్యాటక శాఖకు గ్రామీణ బ్యాంక్ తరపున రూ.14 లక్షల విలువైన 2 బ్యాటరీ వాహనాలను అందించగా, వీటిని సీఎం చంద్రబాబు జెండా ఊపి ప్రారంభించారు. విద్యార్థినులకు రూ.17.80 లక్షల విలువైన 301 సైకిళ్లను, దివ్యాంగులకు ఉచితంగా ట్రై సైకిళ్లను పంపిణీ చేశారు.

**కార్యక్రమ విశేషాలు**

ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్, ప్రజాప్రతినిధులు, బ్యాంక్ అధికారులు, పెద్ద సంఖ్యలో లబ్ధిదారులు పాల్గొన్నారు. సభకు ముందు సీఎం చంద్రబాబు, కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్ అక్కడ ఏర్పాటు చేసిన ప్రభుత్వ స్టాళ్లను సందర్శించి, నిర్వాహకులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. రాష్ట్ర ఆర్థిక ప్రగతికి ఇటువంటి కార్యక్రమాలు ఎంతగానో దోహదపడతాయని నాయకులు తెలిపారు.

# పొగాకు కొనుగోళ్లు వేగవంతం చేయాలి

మొదటిపేజీ తరువాయి

**అమరావతి, జూలై 17 :**

రాష్ట్రంలో వర్జీనియా పొగాకు కొనుగోళ్లను మరింత వేగవంతం చేసి రైతులకు గిట్టుబాటు ధర లభించేలా అన్ని చర్యలు చేపట్టాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు టోబాకో బోర్డును కోరారు. పొగాకు కొనుగోళ్ల పురోగతిపై మంత్రులు గొట్టిపాటి రవికుమార్, డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి, టొబాకో బోర్డు చైర్మన్ యశ్వంత్ కుమార్, అధికారులతో కలిసి మంత్రి టెలికాన్ఫరెన్స్ సమీక్ష నిర్వహించారు. గత నాలుగు రోజులుగా పొగాకు కొనుగోళు గణనీయంగా ఊపందుకున్నాయని, ప్రస్తుతం రోజుకు సుమారు 8.5 లక్షల కిలోల పొగాకును కొనుగోలు చేస్తున్నారని మంత్రి తెలిపారు.

**రైతులకు మెరుగైన ధరలు**

ప్రస్తుతం గరిష్ఠంగా కిలోకు రూ.250 వరకు ధర లభిస్తోందని, రైతులకు మరింత మెరుగైన ధర వచ్చేలా కొనుగోలు సంస్థలతో సమన్వయం చేయాలని టొబాకో బోర్డును మంత్రి కోరారు. కొనుగోలు సంస్థలపై సమర్థవంతమైన ఒత్తిడి తీసుకువచ్చి రైతులకు ఇంకా అధిక ధర లభించేలా చర్యలు చేపట్టాలని సూచించారు. కొనుగోళ్లు మరింత వేగవంతం కావడం వల్ల రైతులకు గిట్టుబాటు ధరలు లభించే అవకాశాలు మెరుగవుతాయని పేర్కొన్నారు.

**నాణ్యత లేని పొగాకుకూ రక్షణ**

తక్కువ నాణ్యత గల పొగాకును సాగు చేసిన రైతులు నష్టపోకుండా వారికి గిట్టుబాటు ధర లభించేలా కొనుగోలు సంస్థలతో ప్రత్యేకంగా చర్చలు జరపాలని టొబాకో బోర్డు అధికారులను మంత్రి ఆదేశించారు. మార్కెట్ అవసరాలకు అనుగుణంగా ఉత్పత్తిని నియంత్రించడం ద్వారా మాత్రమే రైతులకు స్థిరమైన గిట్టుబాటు ధరలు లభించేలా ప్రభుత్వం కృషి చేస్తోందని స్పష్టం చేశారు.

**భవిష్యత్ ప్రణాళికలు**

భవిష్యత్‌ను దృష్టిలో ఉంచుకుని 2026-27 సీజన్‌లో పొగాకు ఉత్పత్తిని సుమారు 81 మిలియన్ కిలోలకు పరిమితం చేసే దిశగా వ్యవసాయ శాఖ, టోబాకో బోర్డు సమన్వయంతో రైతులకు విస్తృత అవగాహన కల్పిస్తామని మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ డైరెక్టర్ మంజీర్ జిలానీ సమూన్ తదితర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# అంతరిక్షంలోకి ప్రధాని మోదీ పోస్టుకార్డ్..

మొదటిపేజీ తరువాయి

మిషన్ ఆగమన్ వెనుక ఎందరో శాస్త్రవేత్తల కృషి, సిబ్బంది శ్రమ ఉందని పేర్కొంది. అంతే కాకుండా ఈ మిషన్‌లో తీసుకెళ్లే పేలోడ్‌లలో మైక్రోఆర్టిస్ట్ కళాకారుడు అజయ్ కుమార్ 18 క్యారెట్ల బంగారంతో రూపొందించిన చిన్న రాకెట్ ఉంది. దానిపై సీవీరామన్, విక్రమ్ సారాభాయ్, అబ్దుల్ కలామ్ సూక్ష్మ రూపాలను చెక్కారు. అవి ఒక్కొక్కటి బియ్యం గింజ పరిమాణం కంటే చిన్నగా ఉన్నాయి. కాస్మోస్ డైమండ్స్ సంస్థ రూపొందించిన ఆర్ట్‌వర్క్ కాస్మిక్ బ్లూమ్ కూడా ఈ పేలోడ్‌లలో ఉంది.

ఈ ప్రయోగం విజయవంతమైతే భారత ప్రైవేట్ అంతరిక్ష రంగానికి కొత్త ఊపు లభించడంతో పాటు ప్రపంచ వాణిజ్య ఉపగ్రహ ప్రయోగ మార్కెట్‌లో దేశానికి మరింత గుర్తింపు రానుంది. తాజా ప్రయోగాన్ని శ్రీహరికోటలోని సతీశ్ ధావన్ అంతరిక్ష కేంద్రం (షార్)లోని ఫస్ట్ లాంచ్ ప్యాడ్ (ఎఫ్ఎల్‌పీ) నుంచి నిర్వహించనున్నారు.

# ఓటరు జాబితా నుంచి తొలగిస్తే..

మొదటిపేజీ తరువాయి

పశ్చిమ బెంగాల్‌లో 'సర్'పై వచ్చిన అభ్యంతరాలపై దాఖలైన పిటిషన్‌ను విచారించిన సర్వోన్నత న్యాయస్థానం ఈ మేరకు ఎన్నికల సంఘం తో పాటు ఆ రాష్ట్ర ప్రభుత్వానికి నోటీసులు జారీ చేసింది.

సర్ ప్రక్రియలో భాగంగా ఓటరు జాబితాలో తమ పేరు కోల్పోయిన వారి అప్పీళ్లను ప్రత్యేక ట్రైబ్యునళ్లు పరిష్కరిస్తున్నాయి. ఈ క్రమంలో తిరస్కరణకు గురైన వ్యక్తులకు సంక్షేమ పథకాలు నిరాకరించకుండా ప్రభుత్వానికి ఆదేశాలు ఇవ్వాలని కోరుతూ ప్రసేన్‌జిత్ బోస్ అనే వ్యక్తి సుప్రీం కోర్టు(ాబజూతీవఎవ జశీబతీ)లో పిటిషన్ దాఖలు చేశారు. ఓటరు జాబితాలో పేరు తొలగించిన వెంటనే.. ప్రజా పంపిణీ వ్యవస్థ (ాణూ)తో పాటు పలు సంక్షేమ పథకాల ప్రయోజనాలు సంబంధిత వ్యక్తికి అందకుండా బెంగాల్ ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని ఆరోపించారు. దాదాపు 34లక్షల అప్పీళ్లు ట్రైబ్యునళ్ల ముందు పెండింగు దశలోనే ఉన్నాయని.. ఇప్పటివరకు కేవలం 38 వేల అప్పీళ్లకు మాత్రమే పరిష్కారం లభించిన విషయాన్ని ధర్మాసనం దృష్టికి తీసుకెళ్లారు.

ఈ పిటిషన్‌ను విచారించిన ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని త్రిసభ్య ధర్మాసనం.. దీనిపై ఇప్పటికే (బిహార్ 'సర్' విషయంలో) క్లారిటీ ఇచ్చామని పేర్కొంది. ఎన్నికల సంఘానికి కేవలం ఓటరు జాబితా, పర్యవేక్షణ అధికారం మాత్రమే ఉందని, పౌరసత్వాన్ని నిర్ణయించలేదని మరోసారి స్పష్టం చేసింది. పౌరసత్వంపై అనుమానంతో ఎవరినైనా ఓటరును జాబితా నుంచి తొలగిస్తే.. వారి పౌరసత్వ హోదాను నిర్ధరించుకునేందుకు ఈ విషయాన్ని కేంద్రం దృష్టికి తీసుకెళ్లాల్సిన బాధ్యత ఈసీపైనే ఉంటుందని తెలిపింది. 'సర్' పర్యవసానాలపై దాఖలైన ఈ పిటిషన్‌ను జులై 25కు ముందే లిస్టు చేస్తామని పేర్కొంది.

# భూమి కొన్నంత మాత్రాన..

మొదటిపేజీ తరువాయి

ఆస్తులు కొనుగోలు చేసినంతమాత్రాన ఇక్కడి పౌరులు కాలేరని స్పష్టం చేసింది. చొరబాటు ఆరోపణలతో నసీర్ మొల్లా అనే వ్యక్తిని బెంగాల్ (ఔవర్ దీవఅస్త్రుశ్రీ) పోలీసులు ఇటీవల అరెస్టు చేశారు. ప్రస్తుతం నిర్బంధ కేంద్రంలో ఉన్నాడు. ఈ క్రమంలో నసీర్ భారత పౌరుడేనని పేర్కొంటూ అతడి తరఫున బంధువు కలకత్తా హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ప్రభుత్వం మాత్రం అతడు విదేశీయుడని, ఈ విషయాన్ని ఆయనే స్వయంగా అంగీకరించినట్లు వాదించింది. ఇరుపక్షాల వాదనలు విన్న న్యాయస్థానం.. భారత పౌరుడు అని నిరూపించుకునేందుకు సంబంధిత దస్త్రాలను అందించాలని సూచించింది.

అయినప్పటికీ.. భూమి కొనుగోలుకు సంబంధించి డాక్యుమెంట్లు మినహా ఇతర ఏ దస్త్రాలనూ నసీర్ కోర్టుకు సమర్పించలేకపోయాడు. దీంతో అవి పౌరసత్వాన్ని రుజువు చేసుకునే పత్రాలు కావని పేర్కొన్న న్యాయస్థానం .. చివరి అవకాశం ఇచ్చింది. జులై 20లోగా డాక్యుమెంట్లను అందించాలని స్పష్టం చేసింది.

# మంథనిలో న్యాక్ స్కిల్ డెవలెప్ మెంట్ సెంటర్...

మొదటిపేజీ తరువాయి

మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా నిర్మాణ రంగానికి అవసరమైన అత్యుత్తమ మానవ వనరుల్ని తీర్చిదిద్దడంలో ఈ కేంద్రం కీలక పాత్ర పోషించనుంది. నిర్మాణ రంగంలో వస్తున్న ఆధునిక సాంకేతికతను యువత అందిపుచ్చుకునేలా అంతర్జాతీయ స్థాయి నైపుణ్య శిక్షణ ఇక్కడ లభించనుంది. స్వల్పకాలిక, దీర్ఘకాలిక కోర్సుల ద్వారా శిక్షణార్థులకు స్వయం ఉపాధితో పాటు ప్రముఖ దేశీయ, అంతర్జాతీయ కంపెనీల్లో ఉద్యోగ అవకాశాలు దక్కనున్నాయి. ఈ ప్రతిష్ఠాత్మక న్యాక్ సెంటర్ ను మంథనికి కేటాయించడంపై రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. నిర్మాణ రంగంలో ఉత్తర తెలంగాణ యువతకు నాణ్యమైన నైపుణ్య శిక్షణను అందించడంతో పాటు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ఉద్యోగ అవకాశాలను కల్పించేలా ఈ కేంద్రం వారధిగా నిలుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

# దేవాదాయ శాఖలో అరుదైన ఘట్టం

మొదటిపేజీ తరువాయి

మంత్రి కొండా సురేఖ పాల్గొన్నారు. ఉద్యోగాలు సాధించిన పలువురికి నియామక పత్రాలు అందజేశారు. వీరిలో రాష్ట్రవ్యాప్తంగా 47 ఆలయాలకు ఎంపికైన అర్చకులు, వేదపండితులు, పరిచారకులు, మృదంగం, డోలు, సన్నాయి, శృతి, తాళం తదితర విభాగాలకు చెందిన ఉద్యోగులున్నారు. 191 మంది ఉద్యోగుల నియామకం చేపట్టడం తెలంగాణ దేవాదాయ శాఖ చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించదగ్గ చారిత్రాత్మక ఘట్టమని మంత్రి పేర్కొన్నారు. కార్యక్రమంలో దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్, డైరక్టర్ హనుమంతరావు, ధార్మిక సలహాదారు గోవింద హరి, స్టేట్ ఇన్సిటిట్యూట్ ఆఫ్ టెంపుల్ అడ్మినిస్ట్రేషన్ డైరక్టర్ విజయ రాఘవాచార్యులు, దేవాదాయశాఖ ఆర్‌జెసి రామకృష్ణారావు, డిసి కృష్ణప్రసాద్, ఎడిసి లు శ్రీనివాస్, జ్యోతి, ఎసి రామాల సునీత, తెలంగాణ దేవాదాయ శాఖ అర్చక ఉద్యోగ జాక్ కన్వీనర్ డి.వి.ఆర్.శర్మ, బ్రాహ్మణ సంక్షేమ పరిషత్ చైర్మన్ బసవరాజు శ్రీనివాస్, డాక్టర్ ఆర్. శ్రీరామ ఘనాపాటి, కేంద్రమాజీ మంత్రి డాక్టర్ ఎస్. వేణుగోపాలాచారి,పలువురు దేవాదాయ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు. సందర్భంగా మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం దేవాలయాల అభివృద్ధికి, భక్తులకు నాణ్యమైన సేవలు అందించడానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నదని తెలిపారు. ఆలయాల్లో ఖాళీగా ఉన్న మతపరమైన పోస్టులను భర్తీ చేయడం ద్వారా నిత్యకైంకర్యాలు, వేదపారాయణాలు, ఉత్సవాలు, ధార్మిక కార్యక్రమాలు మరింత క్రమబద్ధంగా నిర్వహించేందుకు వీలు కలుగుతుందని స్పష్టం చేశారు. అర్చకుల దేవతారాధన, వేదపండితుల వేద పారాయణం, పరిచారకుల నిత్య కైంకర్య సేవలు, ఆధ్యాత్మికశోభను పెంపొందించే మృదంగ వాయిద్య కళాకారులు, దైవానికి నైవేద్యం, భక్తులకు ప్రసాదాన్ని

# నగదు రహిత చికిత్సలు..

మొదటిపేజీ తరువాయి

ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించేందుకు సమన్వయంతో పనిచేశామని భట్టి విక్రమార్క అన్నారు. నగదు రహిత చికిత్సల విషయంలో ఇకపై ఉద్యోగులు ధైర్యంగా ఉండొచ్చని చెప్పారు. "రాష్ట్రంలో నూతన అధ్యాయం మొదలైంది. వైద్య ఖర్చులను భరించలేనిస్థితిలో ఉన్నామని ఉద్యోగులు అన్నారు. సంక్షేమ కార్యక్రమాలను అమలు చేయటంలో ఉద్యోగులు ఎంతో కీలకం. వారంతా మన బిడ్డలే అని ప్రభుత్వం భావించింది. వారి ఆరోగ్యం విషయంలో ఇచ్చిన హామీకి కట్టుబడి ఉన్నాం.

9.5లక్షల మంది ఆరోగ్య సమస్యలకు పరిష్కారం చూపేలా నూతన ఈహెచ్ఎస్ తీసుకొచ్చాం. విద్య, వైద్యానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోంది. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత రాజీవ్ ఆరోగ్యశ్రీ పరిమితిని రూ.10లక్షలకు పెంచింది. 1.06 కోట్ల మంది పేదలకు ఆరోగ్యశ్రీ కింద కార్పొరేట్ వైద్యం అందిస్తున్నాం. బీఆర్ఎస్ ప్రభుత్వం ఉద్యోగుల బిల్లులను కూడా పెండింగ్‌లో పెట్టింది. ప్రజా ప్రభుత్వం రూ.2వేల కోట్ల [illegible]లను క్లియర్ చేసింది" అని భట్టి విక్రమార్క తెలిపారు.

# కాకతీయ విశ్వవిద్యాలయం ప్రాంగణంలో ఎన్సిసి పదో తెలంగాణ బెటాలియన్ ఎన్సిసి ఆధ్వర్యంలో "సి ఎ టి సి..IV"పది రోజుల క్యాంపు జరుగుతుంది.





**హనుమకొండ జిల్లా జూలై 17 న్యూస్**

కాకతీయ విశ్వవిద్యాలయం ప్రాంగణంలో ఎన్సిసి ఆధ్వర్యంలో సి ఏ టి సి శ్రీం క్యాంపులో భాగంగా ఐదవ రోజు క్యాంపు కమాండెంట్ కల్నల్ ఎస్ఎస్ రాముదురై ఆధ్వర్యంలో ఈరోజు క్యాడేట్స్ కు శిక్షణ వివరాలు రన్నింగ్, ఫైరింగ్, ఆయుధాలశిక్షణ, పాకిస్తాన్ భారతదేశం మధ్యలో జరిగిన యుద్ధాలపై లెక్చర్, మ్యాప్ రీడింగ్, మరియు" ఒత్తిడి –నిర్వహణ తీసుకోవాల్సిన జాగ్రత్తలు అనే అంశంపై"ప్రొఫెసర్ ఏం .స్వర్ణలత., సోషల్ విభాగం అధిపతి కాకతీయ యూనివర్సిటీ హాజరై మాట్లాడుతూ ప్రస్తుత రోజుల్లో ప్రతి విద్యార్థి వ్యక్తిగత జీవితంతో పాటు , వృత్తి సంబంధమైన లేదా చదువుతోపాటు అన్ని విభాగాల్లో కాస్త ఒత్తిడికి గురైతేనే జీవితం లో అన్ని కోల్పోయినట్లు మానసిక ఒత్తిడికి,మనోవేదనకు గురవుతున్నట్లు ఇలాంటి ఒత్తిడి వచ్చినప్పుడు మానసిక నిపుణులచే సలహా తీసుకొని ప్రత్యామ్నాయ మార్గాలను ఎంచుకోవాలని మరియు సరి అయిన నిపుణులతో సలహాలు తీసుకొని విలువలతో కూడిన జీవితంలో స్థిరపడాలని మనదేశంలో ఉమ్మడి కుటుంబ వ్యవస్థ కుప్పకూలిన తర్వాత ఇలాంటి సమస్యలు దేశంలో వేల సంఖ్యలో ఉన్నాయని ప్రతి వ్యక్తికి కుటుంబంతో పాటు దేశం ,సమాజశీ ముఖ్యమని మనకోసం ఉన్న వ్యక్తుల కోసం మనం ప్రాణాలు కాపాడుకొని ముందుకెళ్లవలసిన అవసరం ఉందని తెలిపారు. జీవితం ఎంత ముఖ్యమైనదో ఉదాహరణలతో ఒత్తిడి నిర్వహణ తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్తలపై అవగాహన కల్పించారు స్వర్ణలత. సాయంత్రం వాలీబాల్ పోటీలు నిర్వహించారు. భగత్ సింగ్ కంపెనీ మరియు శివాజీ కంపెనీ మధ్య హోరాహోరీగా వాలీబాల్ పోటీలు నిర్వహించారు. రాణి రుద్రమదేవి, రాణా ప్రతాప్ కంపెనీకి వాలీబాల్ పోటీలు నిర్వహించారు విజేతలకు క్యాంపు ముగింపు రోజు బహుమతులు ప్రధానోత్సవం జరుగుతుంది అని కమాండింగ్ అధికారి కల్నల్ ఎస్ఎస్ రాముదురై తెలిపారు. ఈ కార్యక్రమంలో క్యాంపు డిప్యూటీ కమాండెంట్ లెఫ్టినెంట్ కల్నల్ రవి సునారే, గ్రూప్ అధికారులు,క్యాంపు కెప్టెన్ డాక్టర్ పి సతీష్ కుమార్,కెప్టెన్ డాక్టర్ ఎం సదానందం, జై రామ్ సింగ్ సుబేదారి మేజర్, లెఫ్టినెంట్ టి. గణేష్, లెఫ్టినెంట్ బి.జీవన్, చీఫ్ ఆఫీసర్ రవీందర్, జూనియర్ కమిషనర్ అధికారులు సుతారి, రాజేంద్రన్ , సోను , అనిల్ జాదవ్, అజం అలీ, మురళీకృష్ణ రెడ్డి ,మారుతి మద్దం, రామ్నాథ్, గిత్తే, ప్రవీణ్ డాంగ్రే, ఆఫీస్ సూపర్నెంట్ అరుణ, దత్తు, ట్రైనింగ్ విభాగం నుండి కుమారస్వామి, మహేష్, సతీష్ ,డాక్టర్ రాజీరు, నాగులు, భవాని ,సజని, కాత్యాయని, విజయ్ కుమార్, దుర్గాప్రసాద్, వెంకటేష్, మరియు సంస్కృతిక కార్యక్రమాల శిక్షణ ఈ రోజు నుంచి ప్రారంభమైంది,ఖమ్మం ,వరంగల్ నుండి 613 మంది క్యాడెట్స్ ఈ శిక్షణలో పాల్గొంటున్నారు.

# నీట్ యూ జి 2026 ఫలితాల లో వైబ్రాంట్ అకాడమీ గణ విజయం

**హనుమకొండ జిల్లా జూలై 17 న్యూస్**

హనుమకొండ జిల్లా చీజుజు– ఖ+ 2026 ఫలితాలలో వైబ్రాంట్ అకాడమీ విద్యార్థులు ప్రభంజనం సృష్టించాలని వైబ్రాంట్ అకాడమీ డైరెక్టర్ సిహెచ్ రాజేందర్ రెడ్డి తెలియజేశారు ఈ సందర్భంగా అకాడమీ డైరెక్టర్ సిహెచ్ రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ గ్రామీణ పేద విద్యార్థుల కోసం కోటా రాజస్థాన్ వారి వైబ్రాంట్ అకాడమీని వరంగల్ జిల్లా లో స్థాపించడం జరిగింది అని రాజేందర్ రెడ్డి తెలియజేస్తూ గురువారం విడుదల చేసిన నీట్ యూ జి 2026 ఫలితాలలో వైబ్రాంట్ అకాడమీ విద్యార్థులు అత్యధికంగా ర్యాంకులు సాధించాలని ఇలాంటి ర్యాంకులు మొదటి బ్యాచ్ లోనే సాధించడం చాలా సంతోషంగా ఉందని రాజేందర్ రెడ్డి పేర్కొన్నారు వైబ్రాంట్ ఆకాడమీ



B . VINAYAK
ROLL NO. 4205102271

మొదటి నుండి జేఈఈ లలో అంత్యుత్తమమైనటువంటి శిక్షణను వరంగల్ లో అందించడం జరుగుతుంది వారు తెలియజేశారు గ్రామీణ ప్రాంతాల నుండి వచ్చిన విద్యార్థులను సైతం చక్కటి అకాడమిక్ ప్రోగ్రామింగ్ మరియు ప్రణాళికల ద్వారా అద్భుతమైన ఆణిముత్యాలుగా తయారుచేసి జాతీయ స్థాయిలోనే ఉన్నతమైన ర్యాంకులు సాధించడం జరుగుతుందని తెలిపారు తదనంతరం జాతీయ స్థాయిలో ఉన్నతమైన ర్యాంకు ూ×=–143 బి. వినాయక్ ు. చీశీ. 4205102271 మరియు 12 మంది అంత్యతమైన ర్యాంకులు సాధించిన విద్యార్థులను అభినందించారు. అనుభవజ్ఞులైన అధ్యాపకులతో నిరంతర పర్యవేక్షణ యోగా మరియు మిటివేషన్ తో మామూలు విద్యార్థులను కూడా మెరికలు తిరిగిన విద్యార్థులుగా తీర్చిదిద్దడం జరుగుతుందని ప్రతి విద్యార్థి పైన వ్యక్తిగతమైన శ్రద్ధ తీసుకోవడం వలనే ఈ ఫలితాలు సాధించారని వారు పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో వైబ్రాంట్ అకాడమీ ప్రిన్సిపాల్ టి. శేషు కుమార్, అడ్మినిస్ట్రేషన్ హెడ్ గూడెపు రఘుపతి, కోఆర్డినేటర్ రామ్ గుమ్మడి, అధ్యాపక బృందం మరియు బోధనేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. సిహెచ్ రాజేందర్ రెడ్డి వైబ్రాంట్ అకాడమీ డైరెక్టర్.

## రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ పోటీలకు కిన్నెరసాని గిరిజన గురుకుల విద్యార్థి ఎంపిక



**పాల్వంచ, జూలై 17:**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కిన్నెరసాని గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాల 9వ తరగతి విద్యార్థి ఎస్. ప్రవీణ్ రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ ఎస్. శ్యామ్ కుమార్ తెలిపారు.

మెదక్ జిల్లా ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో జూలై 18న జరిగే 4వ తెలంగాణ రాష్ట్ర మిడిల్ అండ్ లాంగ్ డిస్టెన్స్ అథ్లెటిక్స్ మీట్‌లో ప్రవీణ్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా తరఫున మిడిల్, లాంగ్ డిస్టెన్స్ విభాగాల్లో పోటీపడనున్నాడు.పాఠశాలలోని క్రీడా సౌకర్యాలు, పీఈటీ ఎం. రాకేష్, పీడీ నాగార్జునల శిక్షణతో ప్రవీణ్ ఈ విజయాన్ని సాధించాడని యాజమాన్యం తెలిపింది. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ఎస్. శ్యామ్ కుమార్, వైస్ ప్రిన్సిపాల్స్ తిరుపతి, ఎన్. నాగేంద్రప్రసాద్, ఉపాధ్యాయులు, సిబ్బంది విద్యార్థిని అభినందిస్తూ రాష్ట్ర స్థాయిలో రాణించి పాఠశాలకు, జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.

## గిరిజన బీఈడీ కళాశాలలో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం : రాహుల్ ఐఎఎస్



**మన మహతి న్యూస్ భద్రాచలం**

2026--28 విద్యా సంవత్సరానికి భద్రాచలం ఐటీడీఏ ఆధ్వర్యంలోని ప్రత్యేక గిరిజన బీఈడీ కళాశాలలో రెగ్యులర్ బీఈడీ కోర్సు ప్రవేశాల కోసం ఏజెన్సీ షెడ్యూల్ ప్రాంతాలకు చెందిన గిరిజన పట్టభద్రుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ తెలిపారు.

కళాశాలలో మొత్తం 100 సీట్లు ఉండగా, తెలంగాణకు చెందిన ఏజెన్సీ ప్రాంత గిరిజన పట్టభద్రులు, డిగ్రీలో కనీసం 40 శాతం మార్కులు సాధించిన అభ్యర్థులు అర్హులని పేర్కొన్నారు. సంబంధిత డిగ్రీలో సాధించిన మెరిట్ ఆధారంగా ప్రభుత్వ నిబంధనల ప్రకారం ప్రవేశాలు కల్పిస్తారు.

దరఖాస్తు పత్రాలు, ప్రాస్పెక్టస్ భద్రాచలం, ఏటూరునాగారం, ఉట్నూర్, మన్ననూరు ఐటీడీఏ కార్యాలయాల్లో ఉచితంగా లభిస్తాయి. పూర్తి చేసిన దరఖాస్తులను ఆగస్టు 16లోపు సమర్పించాలని, అసంపూర్తి దరఖాస్తులు తిరస్కరించబడతాయని తెలిపారు.

మరిన్ని వివరాలకు: 8247528404, 8247798370, 9912272959ను సంప్రదించాలని సూచించారు.

## భవిష్యవాణి చెప్పిన సేవాలాల్ మహారాజ్



నీతి, న్యాయం, ధర్మం అనేదే శాశ్వతం అంటూ ఆధ్యాత్మికత భక్తి భావంతో ఆనాడే ప్రకృతి పంచభూతాలలో ముఖ్యంగా అల్లో నేరేడు చెట్టు ( జిన్నచెట్టు ) ఆ భగవంతుడి చే జిన్నచెట్టు వంశ ఉత్పత్తి వరం పొందిందని భవిష్యవాణి చెప్పిన గిరిజన ఆరాధ్య దైవం శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్.. జిన్నచెట్టు పుష్కలంగా కాయలు కాసిన సంవత్సరం... జిన్నా చెట్టు మరిన్ని మొలకలు, పిలుకలు వచ్చి జిన్నా చెట్టు వంశోత్పతి అవుతుందని వర్షాలు తక్కువగా కురుస్తాయని... ఆ చెట్టు చూసి కర్షక, కార్మిక, వ్యవసాయ రెక్కాడితే డొక్కాడని రైతులు ఆలోచించి పంటలు వేయాలని సేవాలాల్ మహారాజ్ ఆనాడే అన్నారు నేటి కలియుగంలో నీతి, న్యాయం మంట కలిసిపోయింది.. ధర్మం నశించిపోయింది అందులో భాగమే నేడు వర్షాలు లేకపోవడం అని కొంతమంది గిరిజన ఆధ్యాత్మికవేత్తలు అభిప్రాయపడుతున్నారు. ఏది ఏమైనా వర్షాలు కురిస్తే సకల సిరి సంపదలు ఇతర ప్రాణులకు జీవం అవుతుందని రైతులు ఆకాశం వైపు చూస్తూ.. కన్నీటి పర్వం తో ఆ భగవంతుడిని వేడుకుంటున్నారు

## చాతకొండ ఉన్నత పాఠశాలలో న్యాయ అవగాహన చైతన్య కార్యక్రమం



**మన మహతి న్యూస్ లక్ష్మీదేవి పల్లి**

లక్ష్మీదేవిపల్లి మండలంలోని చాతకొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం సాయంత్రం న్యాయ సేవా స్వచ్ఛంద కార్యకర్తల ఆధ్వర్యంలో న్యాయ అవగాహన చైతన్య కార్యక్రమం నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కృష్ణయ్య ఆదేశాల మేరకు జరిగిన ఈ కార్యక్రమంలో విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఈ సందర్భంగా మహిళల రక్షణకు సంబంధించిన చట్టాలు, బాలల హక్కులు, అంతర్జాల నేరాల నివారణ, మాదకద్రవ్యాల దుష్పరిణామాలు, రహదారి భద్రతా నియమాలపై అవగాహన కల్పించారు. విద్యార్థులు అడిగిన సందేహాలకు స్పష్టమైన సమాధానాలు ఇచ్చారు. అలాగే ప్రభుత్వ సంక్షేమ పథకాలపై కూడా వివరించారు.

ప్రజల్లో చట్టాలపై అవగాహన, బాధ్యత, సామాజిక చైతన్యం పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఉపయోగపడతాయని పేర్కొన్నారు. అనంతరం ఉపాధ్యాయుడు కమురుద్దీన్ విద్యార్థులకు మరింత అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్.కే. ఇమామ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ముడుమాల. ప్రాథమిక పాఠశాల ను ఆకస్మికంగా తనికిచేసిన. మండల విద్యాశాఖ అధికారి నిజాముద్దీన్



**మన మహతి న్యూస్ ప్రతినిధి.నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గం.**

కృష్ణ మండలంలోని ముడుమాల ప్రాథమిక పాఠశాలను మండల విద్యాశాఖ అధికారి శ్రీ నిజాముద్దీన్ ఆకస్మికంగా మధ్యాహ్నం 2గంటలకు తనిఖీ చేశారు..ఈ సందర్భంగా ఉపాధ్యాయుల హాజరు, విద్యార్థుల సంఖ్య,మధ్యాహ్న భోజన వివరాలు,పాఠశాల వాతావరణం తదితర అంశాలను పరిశీలించారు. పాఠశాలలో మొత్తం విద్యార్థులు 306 కు గాను 272 మంది విద్యార్థులు హాజరయ్యారు. ఉపాధ్యాయులు 4గురు మాత్రమే ఉండటాన్ని గమనించిన వారు ఉపాధ్యాయుల సర్దుబాటు కొనసాగుతున్నందున వారు వచ్చి జాయిన్ అవుతారని తెలిపారు. అధేవిధంగా నారాయణపేట జిల్లాలలో అత్యధిక నమోదు గల పాఠశాలగా రికార్డు(306) నెలకొల్పిన పాఠశాల ఉపాధ్యాయ బృందాన్ని ప్రత్యేకంగా అభినందించారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రదానోపాధ్యాయులు దండు శేఖర్,ఉపాధ్యాయులు రవికుమార్,పద్మావతమ్మ, కలిమొద్దీన్ పాఠశాల సిబ్బంది సోఫీ,రేణుక,శ్రీదేవి,శివమ్మ తదితరులు ఉన్నారు

## ప్రజలకు అందుబాటులోకి యాక్సిస్ బ్యాంక్ సేవలు: బ్రాంచ్-2 ను ఆవిష్కరించిన కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్



**శేర్లింగంపల్లి మన మహతి న్యూస్ జులై 17**

శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని నల్లగండ్లలో నూతనంగా ఏర్పాటు చేసిన యాక్సిస్ బ్యాంక్ నల్లగండ్ల బ్రాంచ్–2 ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా జరిగింది.కార్యక్రమానికి శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ముఖ్య అతిథులుగా హాజరై బ్యాంక్‌ను ప్రారంభించారు.సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. వేగంగా అభివృద్ధి చెందుతున్న నల్లగండ్ల ప్రాంతంలో ఆక్సిస్ బ్యాంక్ రెండవ బ్రాంచ్ ఏర్పాటు చేయడం స్థానికులకు ఎంతో ఉపయోగకరమని అన్నారు.వినియోగదారులకు నాణ్యమైన బ్యాంకింగ్ సేవలు అందించి ప్రజల ఆర్థిక అవసరాలకు తోడ్పాటునందించాలని బ్యాంక్ సిబ్బందికి కార్పొరేటర్ సూచించారు.ఈ కార్యక్రమంలో యాక్సిస్ బ్యాంక్ సర్కిల్ హెడ్ రవీంద్రనాథ్, క్లస్టర్ హెడ్ మధుసూదన్ గౌడ్, బ్రాంచ్ మేనేజర్ గడిరాజు కపర్తి, పురం విష్ణువర్ధన్ రెడ్డి, రాజ్ కుమార్, రవి యాదవ్, బ్యాంక్ అధికారులు, సిబ్బంది, వినియోగదారులు తదితరులు పాల్గొన్నారు.

## కీ.శే. చింత సురేష్‌కు నివాళులర్పించిన ట్రాఫిక్ ఎస్ఐ ప్రవీణ్ కుమార్



**మన మహతి న్యూస్ లక్ష్మీదేవిపల్లి**

లక్ష్మీదేవిపల్లి మండల పోలీస్ స్టేషన్‌లో గతంలో తాత్కాలిక జీపు డ్రైవర్‌గా పనిచేసిన కీ.శే. చింత సురేష్ మృతి పట్ల కొత్తగూడెం ట్రాఫిక్ ఎస్ఐ ప్రవీణ్ కుమార్ తీవ్ర విచారం వ్యక్తం చేశారు. మరణవార్త ఆలస్యంగా తెలిసినా వెంటనే స్పందించి అంతిమయాత్రలో పాల్గొన్నారు.

ఈ సందర్భంగా సురేష్ పార్థివ దేహానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించిన ఎస్ఐ, కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. గతంలో లక్ష్మీదేవిపల్లి పోలీస్ స్టేషన్‌లో ఎస్హెచ్ఓగా పనిచేసిన సమయంలో సురేష్‌తో కలిసి పనిచేసిన అనుభవాలను గుర్తుచేసుకుంటూ, ఆయన విధి నిర్వహణలో నిబద్ధత కలిగిన వ్యక్తి అని కొనియాడారు. సురేష్ అకాల మరణం బాధాకరమని, వారి కుటుంబానికి మనోధైర్యం కలగాలని ఆకాంక్షించారు. అంతిమయాత్రలో పోలీస్ సిబ్బంది, కాంగ్రెస్ నాయకులు పూనెం శ్రీనివాస్, తాటి పద్మ, బంధువులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఎస్సీ సెల్ నూతన కమిటీల పదవీ స్వీకార ఆహ్వాన పత్రికల విడుదల





**మన మహతి న్యూస్ కొత్తగూడెం**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, పట్టణం, వివిధ మండలాల కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ నూతన కార్యవర్గ కమిటీల పదవీ స్వీకార మహోత్సవానికి సంబంధించిన ఆహ్వాన పత్రికలను జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు తోట దేవి ప్రసన్న విడుదల చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, పార్టీ బలోపేతానికి ఎస్సీ సెల్ నాయకులు కృషి చేయాలని, నూతన కార్యవర్గ సభ్యుల పదవీ స్వీకార కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలు, ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో ఎస్సీ సెల్ నాయకులు కీలక పాత్ర పోషించాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పెదబాబు, చుంచుపల్లి మండల అధ్యక్షుడు జేమ్స్ సునీల్, కొత్తగూడెం టౌన్ అధ్యక్షుడు పరమేష్ యాదవ్,పాల్వంచ మండల అధ్యక్షుడు భువన సుందర్ రెడ్డి, సర్పంచ్ లైలా, జిల్లా ఎస్సీ సెల్ నాయకులు నాగరాజు గద్దల, రమేష్, పూనెం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాద్ లోని రవీంద్రభారతి వేదికగా తెలంగాణ దేవాదాయ శాఖ చరిత్రలో నూతన శకానికి నాంది

- 70 ఏళ్ళ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ - ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర చరిత్రలో ఎన్నడూ జరగని రీతిలో దేవాదాయ శాఖలో ఉద్యోగుల నియామకం
- పురోహితులు, పరిచారకులు, వేదపండితులు, పురోహితులు (వాహన పూజ), అసిస్టెంట్ కుక్ లు, డోలు, సన్నాయి, మృదంగం, శృతి, తాళం తదితర విభాగాల్లో మొత్తం 191 మందికి నియామక ఉత్తర్వులు
- పలువురు ఉద్యోగులకు స్వయంగా నియామక పత్రాలు అందించిన దేవాదాయ ధర్మాదాయ శాఖామాత్యులు మంత్రి కొండా సురేఖ
- సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ పనితీరుకు ఈ నియామకాలు నిదర్శనమన్న మంత్రి సురేఖ
- దేవాలయ సేవ ఉపాధి లేదా ఉద్యోగమో కాదు, అది భగవంతుని సేవ చేసే పవిత్ర బాధ్యతన్న మంత్రి సురేఖ
- భక్తసేవే భగవత్సేవ అనే భావనతో భక్తులకు మరింత నాణ్యమైన సేవలు అందించడమే ఉద్యోగుల లక్ష్యం కావాలన్న మంత్రి
- నిరంతరం దేవుని సేవలో తరించే ఉద్యోగులకు 'అర్చకులు ఇతర ఉద్యోగుల సంక్షేమ నిధి ట్రస్ట్' ద్వారా ప్రయోజనాలను భారీగా పెంచి అందిస్తున్నామని తెలిపిన మంత్రి
- దేవాదాయ శాఖ చరిత్రలో నిలిచిపోయే గొప్ప కార్యక్రమాలు తన హయాంలో జరగటం దైవానుగ్రహమన్న మంత్రి
- దేవాదాయ శాఖ సమిష్టి కృషి ఫలితమే ప్రస్తుత నియామకాలన్న మంత్రి సురేఖ
- కొత్తగా నియామకాలు పొందిన ఉద్యోగులకు శుభాకాంక్షలు తెలిపిన మంత్రి
- రాష్ట్రవ్యాప్తంగా ప్రధాన దేవాలయాల్లో ప్రత్యేక సందర్భాల్లో ఆధ్యాత్మిక, ధార్మిక, పురాణ ప్రవచనాల నిర్వహణకు త్వరలో ఉత్తర్వులు
- పనితీరు ఆధారంగా దేవాలయాల అన్ని విభాగాల ఉద్యోగులకు అవార్డులు ప్రదానం చేస్తామన్న మంత్రి
- ఎల్ నినో ప్రభావంతో వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో రాష్ట్రవ్యాప్తంగా దేవాలయాల్లో వరుణయాగాల నిర్వహిస్తామన్న మంత్రి
- ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న కల సాకారం కావడంతో వేదికపై ఉద్వేగానికి గురైన పలువురు నియామక ఉత్వర్వులు అందుకున్న ఉద్యోగులు

దేవాలయం అనేది భారతీయ సంస్కృతి, సంప్రదాయాలు, వైదిక విజ్ఞానానికి, ధర్మ పరిరక్షణకు కేంద్రంగా నిలిచే పవిత్ర క్షేత్రమని దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రివర్యులు శ్రీమతి కొండా సురేఖ గారు అన్నారు. అలాంటి దేవాలయాల వైభవాన్ని పరిరక్షించే బాధ్యతను నిర్వర్తించే అర్చకులు, వేదపండితులు, పరిచారకులు, వాయిద్య కళాకారులు, దేవాలయ వంట సిబ్బంది సేవలు అత్యంత పవిత్రమైనవని మంత్రి సురేఖ పేర్కొన్నారు. ఎంతో అదృష్టం చేసుకుంటేగానీ దేవుని సేవలో తరించే భాగ్యం దక్కదని మంత్రి సురేఖ అన్నారు.

ఈ రోజు హైదరాబాద్‌లోని రవీంద్ర భారతిలో నిర్వహించిన 191 మంది మతపరమైన ఉద్యోగుల నియామక ఉత్తర్వుల అందజేత కార్యక్రమంలో మంత్రి కొండా సురేఖ పాల్గొన్నారు. ఉద్యోగాలు సాధించిన పలువురికి తన చేతుల మీదుగా నియామక పత్రాలు అందజేశారు. వీరిలో రాష్ట్రవ్యాప్తంగా 47 ఆలయాలకు ఎంపికైన అర్చకులు, వేదపండితులు, పరిచారకులు, మృదంగం, డోలు, సన్నాయి, శృతి, తాళం తదితర విభాగాలకు చెందిన ఉద్యోగులున్నారు. 191 మంది ఉద్యోగుల నియామకం చేపట్టడం తెలంగాణ దేవాదాయ శాఖ చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించదగ్గ చారిత్రాత్మక ఘట్టమని మంత్రి పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్, డైరక్టర్ హనుమంతరావు, ధార్మిక సలహాదారు గోవింద హరి, స్టేట్ ఇన్సిటిట్యూట్ ఆఫ్ టెంపుల్ అడ్మినిస్ట్రేషన్ (సాటా) డైరక్టర్ విజయ రాఘవాచార్యులు, దేవాదాయశాఖ ఆర్జెసి రామకృష్ణారావు, డిసి కృష్ణప్రసాద్, ఎడిసి లు శ్రీనివాస్, జ్యోతి, ఎసి రామాల సునీత, తెలంగాణ దేవాదాయ శాఖ అర్చక ఉద్యోగ జాక్ కన్వీనర్ డి.వి.ఆర్.శర్మ, బ్రాహ్మణ సంక్షేమ పరిషత్ చైర్మన్ బసవరాజు శ్రీనివాస్, డాక్టర్ ఆర్. శ్రీరామ ఘనాపాటి, పలువురు దేవాదాయ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం దేవాలయాల అభివృద్ధికి, భక్తులకు నాణ్యమైన సేవలు అందించడానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నదని తెలిపారు. ఆలయాల్లో ఖాళీగా ఉన్న మతపరమైన పోస్టులను భర్తీ చేయడం ద్వారా నిత్యకైంకర్యాలు, వేదపారాయణాలు, ఉత్సవాలు, ధార్మిక కార్యక్రమాలు మరింత క్రమబద్ధంగా నిర్వహించేందుకు వీలు కలుగుతుందని స్పష్టం చేశారు. వీరిలో వారి వారి పరిధిలో నిర్వర్తించే బాధ్యతలు దేవాలయాల ఆధ్యాత్మిక వైభవాన్ని, పరిపాలనా సామర్థ్యాన్ని మరింత బలోపేతం చేస్తాయని మంత్రి సురేఖ స్పష్టం చేశారు. అర్చకుల దేవతారాధన, వేదపండితుల వేద పారాయణం, పరిచారకుల నిత్య కైంకర్య సేవలు, ఆధ్యాత్మికశోభను పెంపొందించే మృదంగ వాయిద్య కళాకారులు, దైవానికి నైవేద్యం, భక్తులకు ప్రసాదాన్ని సిద్ధంచేసే వంటవారు తదితర ఉద్యోగులంతా నిష్ఠతో వుంటేనే దేవాలయాల వైభవం, పవిత్రత, ప్రతిష్ఠలు మరింత ఇనుమడిస్తాయని మంత్రి సురేఖ పేర్కొన్నారు.

"దేవాలయ ఉద్యోగమంటే ఉపాధి లేదా ఉద్యోగంగా భావించకుండా భగవంతుని సేవ చేసే అరుదైన అవకాశం, ఆధ్యాత్మిక విలువలను పెంపొందించే గొప్ప బాధ్యత అని మీరు భావించాలి. ఈ బాధ్యతను అత్యంత నిబద్ధతతో నిర్వర్తించి భక్తుల విశ్వాసాన్ని నిలబెట్టాలి" అని మంత్రి సురేఖ నియామక ఉత్తర్వులందుకున్న ఉద్యోగులకు సూచించారు.

తెలంగాణ ప్రభుత్వం దేవాదాయ శాఖను మరింత బలోపేతం చేస్తూ ఆలయాల అభివృద్ధి, సిబ్బంది సంక్షేమం, ఆగమ సంప్రదాయాల పరిరక్షణకు కట్టుబడి ఉందని మంత్రి కొండా సురేఖ స్పష్టం చేశారు. దేవాదాయ శాఖ అధికారుల సమిష్టి కృషితోనే దేవాదాయ శాఖ చరిత్రలోనే ఎన్నడూ చేపట్టని విధంగా 191 మంది మతపరమైన ఉద్యోగుల నియామకాన్ని అత్యంత పారదర్శకంగా చేపట్టినట్లు మంత్రి సురేఖ తెలిపారు.

రాష్ట్రవ్యాప్తంగా ఆయా దేవాలయాలకు ప్రత్యేకంగా భావించే రోజుల్లో ఆధ్యాత్మిక, ధార్మిక, పురాణ ప్రవచనాలు చెప్పే విధంగా త్వరలో ఉత్తర్వులిస్తామని మంత్రి సురేఖ ప్రకటించారు. త్వరలో ఆయా గుళ్ళలో పనిచేసే అన్ని విభాగాల ఉద్యోగస్తులకు పనితీరును బట్టి అవార్డులు ఇస్తామని తెలిపారు.

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి సారథ్యంలో ఇప్పటికే సరస్వతి నది ఆది, అంత్య పుష్కరాలను వైభవోపేతంగా నిర్వహించిందని, రాబోయే రోజులు గోదావరి, కృష్ణ నదీ పుష్కరాలను అదే స్థాయిలో నిర్వహిస్తామని మంత్రి సురేఖ స్పష్టం చేశారు. గిరిజన జాతరగా ఖ్యాతిగాంచిన మేడారం సమ్మక్క సారక్క జాతర ప్రాంగణాన్ని అద్భుతంగా తీర్చిదిద్దిన విషయాన్ని గుర్తు చేశారు. ఇప్పటికే ఏళ్ళుగా పెండింగ్ లో వున్న గ్రేడ్ 1, గ్రేడ్ 2 ఈవోల ప్రమోషన్స్ చేపట్టామని, త్వరలో గ్రేడ్ 3 ఈవోల ప్రమోషన్ ను చేపడతామని మంత్రి సురేఖ స్పష్టం చేశారు.

రాష్ట్రంలో ఎల్ నినో కారణంగా వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో త్వరలో రాష్ట్రవ్యాప్తంగా అన్ని దేవాలయాల్లో వరుణయాగం నిర్వహిస్తామని మంత్రి ప్రకటించారు. ఈ యాగాల ద్వారా రాష్ట్రంలో సమృద్ధిగా వర్షాలు కురిసి, ప్రజలు సుభిక్షంగా ఉండాలని ఆయా దేవాలయాల్లో పూజలు చేయాలని మంత్రి సురేఖ పిలుపునిచ్చారు.

ఈ సందర్భంగా మంత్రి సురేఖ గారిని దేవాదాయ ఉద్యోగులు గజమాలతో సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. మంత్రిగారి చేతులు మీదుగా నియామక పత్రాలు పొందిన ఉద్యోగులు మాట్లాడుతూ మంత్రి సురేఖ గారి చొరవతో ఎంతో కాలంగా ఎదరుచూస్తున్న తమకు దేవుడి సన్నిధిలో పనిచేసే అవకాశం దక్కడం పై వారంతా సంతోషాన్ని తెలుపుతూ భావోద్వేగానికి లోనయ్యారు.

# రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు 'న్యూ ఎంప్లాయిస్ హెల్త్ స్కీమ్' మహా భరోసా..

- 8 లక్షల మంది ఉద్యోగులు, పెన్షనర్లకు సంపూర్ణ నగదు రహిత వైద్యం
- సీజీహెచ్ఎస్ (జ+నూ) ప్యాకేజీల కింద 1,816 రకాల చికిత్సలు
- గత ప్రభుత్వం పెండింగ్ పెట్టిన రూ. 10 వేల కోట్ల బిల్లుల చెల్లిస్తోన్నాము.
- సచివాలయంలో ఈ పథకాన్ని లాంఛనంగా ప్రారంభించిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ



రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు ఒక భరోసా, నమ్మకం కలిగిస్తూ, ఎలాంటి భయాందోళనలు లేని ఒక చక్కటి ఆరోగ్య భద్రత వ్యవస్థను అందించాలనే సదుద్దేశంతో ప్రజా ప్రభుత్వం 'న్యూ ఎంప్లాయిస్ హెల్త్ స్కీమ్'ను ప్రవేశపెట్టిందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. ప్రభుత్వ ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు అనారోగ్యానికి గురైతే వైద్య ఖర్చుల కోసం అప్పులపాలై, వాటిని తీర్చలేక సతమతమవుతున్న దుస్థితిని మేము గమనించాం. ఈ పరిస్థితిని మార్చి, వారికి సంపూర్ణ నగదు రహిత వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా ఇందిరమ్మ ప్రభుత్వం కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందన్నారు. శుక్రవారం రాష్ట్ర సచివాలయంలో రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ్మతో కలిసి 'న్యూ ఎంప్లాయిస్ హెల్త్ స్కీమ్ ను ప్రారంభించి ఉద్యోగులకు హెల్త్ కార్డులను అందజేశారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. ఉద్యోగుల పట్ల రాష్ట్ర ప్రభుత్వానికి ఉన్న ప్రేమ, చిత్తశుద్ధికి ఈ పథకమే నిదర్శనమని స్పష్టం చేశారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ఈ ఇందిరమ్మ రాజ్యం, ప్రజా ప్రభుత్వం.. మానవీయ కోణంతో ఆలోచించి ఈ నిర్ణయం తీసుకుందని ఆయన ఉద్ఘాటించారు.

"ఉద్యోగులు కూడా మన కుటుంబ సభ్యులేనని, వారి యోగక్షేమాలు చూడాల్సిన బాధ్యత మన ప్రభుత్వంపై ఉందనే సదుద్దేశంతో గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఒక క్యాబినెట్ సబ్ కమిటీని ఏర్పాటు చేశారని, ఉప ముఖ్యమంత్రి హోదాలో నేను ఈ క్యాబినెట్ సబ్ కమిటీకి ఛైర్మన్‌గా బాధ్యతలు తీసుకోగా, నా సహచర మంత్రులు శ్రీ దుద్దిళ్ళ శ్రీధర్ బాబు గారు, శ్రీ పొన్నం ప్రభాకర్ గారు, శ్రీమతి సీతక్క గారు సభ్యులుగా వ్యవహరించారు. మేమందరం ఉద్యోగుల సమస్యలపై సుదీర్ఘంగా చర్చించి, పకడ్బందీ విధానపరమైన నిర్ణయాలు తీసుకున్నాం. దాని ప్రతిరూపమే ఈ 'న్యూ ఎంప్లాయిస్ హెల్త్ స్కీమ్'" అని వివరించారు.

సుమారు 8 లక్షల మంది ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లతో పాటు వారిపై ఆధారపడిన 29.80 లక్షల మంది కుటుంబ సభ్యులకు ఈ పథకం ద్వారా లబ్ధి చేకూరుతుందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 886 ప్రైవేట్ నెట్‌వర్క్ ఆసుపత్రుల ద్వారా ఉద్యోగులు ఒక్క రూపాయి కూడా చెల్లించకుండా ఉచిత ఇన్‌పేషెంట్ వైద్య సేవలు పొందవచ్చున్నారు. కేంద్ర ప్రభుత్వ ఆరోగ్య పథకం (జ+నూ) ప్యాకేజీ రేట్లకు అనుగుణంగా 1,816 రకాల వైద్య, శస్త్రచికిత్సలను ఈ పథకం కవర్ చేస్తుందని వివరించారు. ఈ పథకం పారదర్శకంగా, సజావుగా సాగేందుకు ప్రభుత్వ అధికారులు, ఉద్యోగ సంఘాల ప్రతినిధులతో సమాన భాగస్వామ్యంతో ఒక ప్రత్యేక 'ట్రస్ట్' ను ఏర్పాటు చేశామన్నారు.

గత పాలకుల నిర్లక్ష్యం – మా ప్రభుత్వ చిత్తశుద్ధి

గత ప్రభుత్వ హయాంలో ఉద్యోగులు తమ ఆరోగ్య భద్రత కోసం సకల జనుల సమ్మెతో సహా ఎన్నో పోరాటాలు చేసినా ఫలితం శూన్యమని విమర్శించారు. పదేళ్ల పాటు ఉద్యోగుల విజ్ఞప్తులను బుట్టదాఖలు చేశారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం బకాయి పెట్టిన దాదాపు రూ. 10 వేల కోట్ల బిల్లులను తమ ప్రభుత్వం మానవీయ కోణంలో క్లియర్ చేస్తోందన్నారు.

"ఆసుపత్రి పాలై అప్పులపాలైన ఉద్యోగి కళ్లల్లో ఆందోళన ఉంటే ప్రభుత్వానికి సరైన ఔట్‌పుట్ ఇవ్వలేడు. అందుకే నాటి బిఆర్ఎస్ ప్రభుత్వం పెండింగ్ పెట్టిన బిల్లులను నెలకు రూ.2000 కోట్ల చొప్పున విడుదల చేస్తూ వస్తున్నాం. ప్రతి 15 రోజులకోసారి నేనే (భట్టి విక్రమార్క) స్వయంగా సమీక్షిస్తూ ఒక్క రూపాయి కూడా పెండింగ్ లేకుండా చూస్తున్నాను," అని డిప్యూటీ సీఎం స్పష్టం చేశారు.

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దార్శనికతతో రాష్ట్రంలో విద్య, వైద్య రంగాలకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు భట్టి తెలిపారు. అందులో భాగంగానే రాజీవ్ ఆరోగ్యశ్రీ పరిమితిని రూ. 5 లక్షల నుంచి రూ. 10 లక్షలకు పెంచామని, అర్హులైన 1.06 కోట్ల కుటుంబాలకు కార్పొరేట్ వైద్యాన్ని ఉచితంగా అందిస్తున్నామని గుర్తుచేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగుల సంక్షేమం కోసం ఇంతటి చిత్తశుద్ధితో పనిచేస్తున్న నేపథ్యంలో, ప్రతి ఉద్యోగి రెట్టింపు ఉత్సాహంతో, నిబద్ధతతో పనిచేయాలని డిప్యూటీ సీఎం కోరారు. పేదలకు సన్నబియ్యం, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రైతులకు ఉచిత విద్యుత్, గృహాలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ వంటి ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను ప్రజల వద్దకు చేర్చడంలో ఉద్యోగులే నిజమైన వారధులుగా పని చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు, హెల్త్ ప్రిన్సిపల్ సెక్రటరి డా. క్రిస్టినా జడ్ చోంగ్తూ, ఎడ్యుకేషన్ సెక్రటరి యోగిత రాణా, స్పెషల్ ఛీఫ్ సెక్రటరి జీఏడి బెన్ హర్ మహేష్ దత్ ఎక్కా, ఫైనాన్స్ ప్రిన్సిపల్ సెక్రటరి సందీప్ కుమార్ సుల్తానియా, ఉద్యోగ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కొల్వూర్ గ్రామంలో ప్రజలకు తాగు నీటి కష్టాలు పట్టించుకోని పంచాయతీ కార్యదర్శి కెవి నరసింహ కార్యదర్శి ని అడుగుతే వేరే కార్యదర్శి లతో బెదిరింపులు




మన మహతి న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గం మాగనూరు మండలం.

కొల్వూర్ గ్రామం కొల్వూర్ గ్రామ పంచాయతీ లో గత మూడు రోజులుగా త్రాగే నీరు రాక పోవడం వలన శుక్రవారం ఉదయం 9:4 నిముషాలకు కెవి నరసింహ పంచాయతీ కార్యదర్శి అయినటువంటి భాస్కర్ కు ఫోన్ చేసి హలో సార్ కొల్వూర్ గ్రామ ప్రజలు గత మూడు రోజుల నుండి త్రాగే నీరు లేక చాలా ఇబ్బందులు పడుతున్నారు అని చెప్పడం జరిగింది అయితే కార్యదర్శి సర్పంచ్ కు చెప్పాలి కదా అన్నారు అయితే కెవి నరసింహ ఉండి మీరు కార్యదర్శి కదా మీకు చెప్పరాద అని అనడంతో కార్యదర్శి తిరకాసు మాటలు ఆడద్దు అన్నారు అయితే పంచాయతీ కార్యదర్శి కి కొల్వూర్ గ్రామ ప్రజల గత మూడు రోజులు నీటి సమస్య ఉంటే అది కార్యదర్శికి అనవసరం అయినా సమస్య లాగా కనబడుతుంది భాస్కర్ కాకుండ వారి బంధువు వేరే జీపీ కార్యదర్శి నుండి అనేక దుష్ప్రచారాలు చేయించడం అంటే నేటి నుండి తెలంగాణ రాష్ట్రములో ఉండే ఏ గ్రామ పంచాయతీ ప్రజలు అయినా సరే సమస్య ఉంటే గ్రామ పంచాయతీ కార్యదర్శ లను అడగరాదు అని కొల్వూర్ గ్రామ పంచాయతీ ప్రజలు అంటున్నారు అయితే దీని పై పై అధికారులకు రెండు మార్లు ఫోన్ చేసిన లేపాక పోవడం మరో విడ్డూరం ప్రజల కనీస చిన్న చిన్న నీటి సమస్యలు తీర్చక పోవడం ఏమిటి అని ప్రజలు ఆచార్య పోతున్నారు నేటికైనా కొల్వూర్ గ్రామ ప్రజలు వెంటనే నీటి కొరత తీర్చాలి అని కొల్వూర్ గ్రామస్తులు కోరుతున్నారు

## మక్తల్ సెట్విన్ లో విద్యార్థులకు విజయవంతంగా తుది పరీక్షలు..

**హాజరైన సెట్విన్ రాష్ట్ర ఛైర్మన్ గిరిధర్ రెడ్డి, ఎండి ఉపేందర్ రెడ్డి పాల్గొన్న మున్సిపల్ ఛైర్ పర్సన్ వాకిటి మానస హనుమంతు..**



మన మహతి న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా.

మక్తల్ సెట్విన్ లో మంత్రి వాకిటి శ్రీహరి చేతులమీదుగా ప్రారంభమై తొలి బ్యాచ్ లో శిక్షణ పూర్తి చేసుకున్న టైలరింగ్ బ్యూటీషియన్ మగ్గం వర్క్ కంప్యూటర్ ట్రైనింగ్ విద్యార్థులకు శుక్రవారం తుది దశ పరీక్షలు విజయవంతంగా నిర్వహించినట్లు మక్తల్ సెట్విన్ కోఆర్డినేటర్ విజయ్ కుమార్ తెలిపారు. పరీక్షలను సెట్విన్ హైదరాబాద్ ఆధ్వర్యంలో నిర్వహించగా... సెట్విన్ రాష్ట్ర ఛైర్మన్ గిరిధర్ రెడ్డి, ఎండి ఉపేందర్ రెడ్డి పర్యవేక్షించారని తెలిపారు. వీరితోపాటు మున్సిపల్ ఛైర్మన్ వాకిటి మానస హనుమంతు స్వయంగా హాజరై పరీక్ష తీరుతనులను అడిగి తెలుసుకున్నారు.

పరీక్షల నిర్వహణ కోసం ఇన్స్ట్రక్టర్లుగా హైదరాబాద్ నుంచి అనిత సరిత వనజ మాధవి పర్యవేక్షించారని అన్నారు. మొదటి బ్యాచ్ విద్యార్థులకు తుది పరీక్షలతో శిక్షణ పూర్తయిందని, అతి త్వరలో వారికి సర్టిఫికెట్లను అందజేయడం జరుగుతుందని అన్నారు. సోమవారం నుంచి రెండో బ్యాచ్ విద్యార్థులకు శిక్షణ ప్రారంభం అవుతుందని, పేర్లు నమోదు చేసుకున్న విద్యార్థులు క్రమం తప్పకుండా హాజరు కావాలని సూచించారు. కార్యక్రమంలో మక్తల్ సెట్విన్ ట్రైనర్లు తిమ్మప్ప, స్వప్న, ఫర్జానా, వీరమ్మ, సిబ్బంది ప్రవీణ్, లక్ష్మి, విద్యార్థులు పాల్గొన్నారు.

## గడువు కు ముందే సర్ ప్రక్రియ ను పూర్తి చేయండి.

**డిసిసి అధ్యక్షురాలు నిర్మలా జగ్గారెడ్డి**

**తమ కుటుంబ సభ్యుల సర్ ఫారాలను బిఎల్వో కు అందజేసిన నిర్మలా జగ్గారెడ్డి**

సంగారెడ్డి, జులై 17,మన మహతి న్యూస్ :





సంగారెడ్డి పట్టణం లోని రామ్ మందిర్ లో ఏర్పాటు చేసిన సర్ క్యాంప్ లో డిసిసి అధ్యక్షురాలు నిర్మలా జగ్గారెడ్డి తమ కుటుంబ సభ్యుల వివరాలతో నింపిన సర్ ఫారాలను ఆమె బిఎల్వో కు అందజేశారు. జగ్గారెడ్డి తో పాటుగా కూతురు జయా రెడ్డి, కుమారుడు భరత్ సాయి రెడ్డి ల ఫారాలను స్వయంగా అందజేశారు. ఈ సందర్భంగా నిర్మలా జగ్గారెడ్డి మాట్లాడుతూ ఎన్నికల కమిషన్ సర్ ప్రక్రియ గడువు పొడిగించినప్పటికీ , తమ వివరాలనుపొందుపరచడం లో, బి ఎల్ వో లకు ఫారాలు అందించడం లో అలసత్వం ప్రదర్శించవద్దని సూచించారు. కాంగ్రెస్ పార్టీ బిఎల్ఏ లు చురుకుగా పనిచేస్తున్నారని, ఈపాటికే నియోజకవర్గ వ్యాప్తంగా దాదాపు 60 శాతానికి పైగా ఓటర్లనమోదుజరిగిందన్నారు. ఈ కార్యక్రమం లో బిఎల్ వో గంగరాజు, వార్డ్ ఆఫీసర్ లు శ్రావణి, శ్రీనివాస్, టీ పిసిసి ప్రధాన కార్యదర్శి తోపాజి అనంత్ కిషన్, కౌన్సిలర్ శ్రీకాంత్, మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ అశోక్ రెడ్డి, కో ఆప్షన్ సభ్యులు శివుడు తదితరులు పాల్గొన్నారు.

## ఆపిల్ హెల్త్ ఫార్మసీ ప్రారంభించిన నిర్మలా జగ్గారెడ్డి

సంగారెడ్డి పట్టణం లో ని విద్యుత్ కార్యాలయం ఎదురుగా నూతనంగా ఏర్పాటు చేసిన ఆపిల్ ఫార్మసీ నీ నిర్మలా జగ్గారెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి మున్సిపల్ ఛైర్ పర్సన్ కూన వనితా సంతోష్, టీపిసిసి ప్రధాన కార్యదర్శి తోపాజీ అనంత్ కిషన్, నాయకులు కూన సంతోష్ , మెడికల్ అససియేషన్ అధ్యక్షుడు సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# ‘మహాప్రభు జగన్నాథ్’ విడుదలకు సుప్రీం కోర్టు గ్రీన్ సిగ్నల్



పూరి జగన్నాథుడి కథ ఆధారంగా రూపొందించిన యానిమేషన్ చిత్రం ‘మహాప్రభు జగన్నాథ్’ దీని విడుదలకు సుప్రీంకోర్టు అనుమతినిచ్చింది. ప్రస్తుతం జరుగుతోన్న రథయాత్ర పూర్తయిన తర్వాతే ఈ సినిమాను థియేటర్లలో ప్రదర్శించాలని స్పష్టం చేసింది. జులై 28 లేదా ఆ తర్వాతే విడుదల చేసుకోవచ్చని కోర్టు పేర్కొంది.అలాగే సినిమా విడుదలతో దేవుడిపై భక్తులకు ఉన్న భక్తిశ్రద్ధలేవీ తగ్గిపోవని కోర్టు ఈ సందర్భంగా వ్యాఖ్యానించింది. ఇప్పటికే ఈ చిత్రానికి సెన్సార్ ‘యూ’ సర్టిఫికెట్ ఇచ్చిందన్న విషయాన్ని కూడా పరిగణనలోకి తీసుకున్నట్లు చెప్పింది. ఈ తీర్పుపై చిత్రబృందం స్పందించింది. ఎంతో భక్తిశ్రద్ధలతో ఈ చిత్రాన్ని రూపొందించామని తెలిపింది. జులై 28న సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నట్లు చెప్పింది.చిన్నారులను ఆకర్షించేలా రూపొందించిన ఈ యానిమేషన్ చిత్రంలో పురాణాల్లో లేని కొన్ని సన్నివేశాలు ఉన్నాయని.. అవి జగన్నాథుడి భక్తుల మనోభావాలను దెబ్బతీసేలా ఉన్నాయని ఆరోపిస్తూ ఒడిశా హైకోర్టులో ప్రజా ప్రయోజన వ్యాజ్యం దాఖలైంది. దీనిపై స్పందించిన హైకోర్టు, సినిమా విడుదలకు ఒకరోజు ముందు (జులై 16న) దేశవ్యాప్తంగా ప్రదర్శనలను నిలిపివేస్తూ స్టే విధించింది. సినిమా కోసం కోట్లాది రూపాయలు పెట్టుబడి పెట్టామని, ఇప్పటికే 300కు పైగా థియేటర్లు బుక్ అయ్యాయని, హఠాత్తుగా విధించిన నిషేధం వల్ల భారీ నష్టం వాటిల్లుతుందని

## రాగిణి 3లో తమన్నా

అందం.. అభినయంతో నాయిక పాత్రల్లో తెరపై మెరుస్తూనే.. అప్పుడప్పుడు ప్రత్యేక గీతాల్లో కుర్రకారుని ఉర్రూతలూగిస్తూ హుషారైన స్టెప్పులతో అలరిస్తుంది కథానాయిక తమన్నా. బాలీవుడ్‌లో ఇప్పుడు వరుస చిత్రాలతో జోరుమీదుంది తార. తాజాగా ఆమె ప్రధాన పాత్రలో నటిస్తున్న మరో చిత్రం పట్టాలెక్కిన విషయాన్ని పంచుకుంది. హిందీ హారర్ ఫ్రాంచైజీ ‘రాగిణి ఎంఎంఎస్ 3’లో రాబోతున్న మూడో భాగంలో ఆమె నటించనున్నట్లు ఎప్పట్నుంచో ప్రచారం జరుగుతున్న సంగతి తెలిసిందే. ఇప్పుడదే విషయాన్ని స్పష్టం చేస్తూ... ‘రాగిణి 3’ సెట్స్ పైకి వెళ్లిందంటూ క్లాప్‌బోర్డుని ఇన్‌స్టా స్టోరీలో పోస్ట్ చేసింది. శశాంక ఘోష్ తెరకెక్కిస్తున్న ఈ చిత్రాన్ని ఏక్తా కపూర్, శోభా కపూర్ సంయుక్తంగా నిర్మిస్తున్నారు. ప్రేమకి భయాన్ని జోడించి ఊహించని ట్విస్ట్‌లతో తీర్చిదిద్దిన ఈ హారర్ ఫ్రాంచైజీలో మొదటి ‘రాగిణి ఎంఎంఎస్’లో రాజ్‌కుమార్ రావ్, కైనాజ్ మోటివలా నటించారు. దాని విజయం తర్వాత 2014లో సన్నీ లియోన్ ప్రధాన పాత్రలో సీక్వెల్ వచ్చింది. ఆ చిత్రంలో హిట్ గీతం ‘బేబీ డాల్’ కుర్రకారుని విశేషంగా ఆకట్టుకున్న సంగతి తెలిసిందే. ఈసారి మూడో భాగంలో నటిస్తున్న తమన్నా ఎలాంటి ప్రత్యేక గీతంతో అలరించనుందో తెలియాలంటే ఇంకొన్నాళ్లు వేచి చూడాల్సిందే.



# ‘రాకా’.. ప్రెగ్నెన్సీతోనే యాక్షన్ సన్నివేశాలు పూర్తి చేసిన దీపికా



బాలీవుడ్ కథానాయిక దీపికా పదుకొణె వృత్తిపట్ల తనకున్న నిబద్ధతను చాటుకుంటున్నారు. అట్లీ దర్శకత్వంలో అల్లు అర్జున్ హీరోగా వస్తున్న ‘రాకా’ లో ఆమె ప్రధాన పాత్రలో నటిస్తున్న విషయం తెలిసిందే. అయితే, ఈ సినిమా కోసం ప్రెగ్నెన్సీతోనే ఆమె కఠినమైన యాక్షన్ సన్నివేశాలు షూట్ చేశారని సమాచారం. గతంలో ‘ఎనిమిది గంటల పని’ నిబంధన తెరపైకి తీసుకొచ్చిన దీపికా.. ‘రాకా’ కోసం మాత్రం ఎలాంటి నిబంధనలు లేకుండా పని చేసినట్లు తెలుస్తోంది.ఇక ఆమె రెండో బిడ్డకు జన్మనివ్వబోతున్న విషయం తెలిసిందే. మెటర్నిటీ బ్రేక్ తీసుకునే ముందే, ‘రాకా’లో తన షూటింగ్‌ను పూర్తి చేయాలని నిర్ణయించుకున్నట్లు సమాచారం. అటు షూటింగ్‌లో పాల్గొంటూనే తన మొదటి కూతురు దువాను కూడా చూసుకుంటున్నారు. దీపిక లైఫ్‌ని ఇలా బ్యాలెన్స్ చేస్తుండడంపై నెటిజన్లు ప్రశంసలు కురిపిస్తున్నారు. పాన్ ఇండియా స్థాయిలో భారీ బడ్జెట్‌తో తెరకెక్కుతోన్న ఈ చిత్రం 2027లో విడుదల కానుంది. అత్యున్నత విజువల్ ఎఫెక్ట్స్‌తో రూపొందిస్తున్నారు. అల్లు అర్జున్‌తో దీపికా పదుకొణె తొలిసారి స్క్రీన్ షేర్ చేసుకుంటుండటంతో ఈ సినిమాపై దేశవ్యాప్తంగా భారీ అంచనాలు నెలకొన్నాయి.



# ‘3 ఇడియట్స్’.. సోనమ్ వాంగ్‌చుక్‌తో సంబంధం లేదు: ఆమిర్ ఖాన్

పర్యావరణ ఉద్యమకారుడు సోనమ్ వాంగ్‌చుక్ జీవితానికి ‘3 ఇడియట్స్’ సినిమాలోని ఫున్సుఖ్ వాంగ్డు పాత్రకు ఎలాంటి సబంధం లేదని ఆమిర్ ఖాన్ స్పష్టం చేశారు. 2009లో వచ్చిన తన సూపర్ హిట్ చిత్రం ‘3 ఇడియట్స్’ లోని ఫున్సుఖ్ వాంగ్డు పాత్ర సోనమ్ వాంగ్‌చుక్ జీవితం ఆధారంగా రూపొందించారన్న వార్తలను ఆయన ఖండించారు.లండన్ ఇండియన్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో జరిగిన కార్యక్రమంలో ఆమిర్ మాట్లాడారు. “మేము ‘3 ఇడియట్స్’ సినిమా చేస్తున్న సమయంలో నాకు సోనమ్ గురించి తెలియదు. ఈ చిత్ర దర్శకుడు రాజ్‌కుమార్ హిరాణీ, రచయిత అభిజాత్ కూడా సోనమ్ గురించి వినలేదు. ఆయన చేస్తోన్నది చాలా గొప్ప పని. ఆయనను గౌరవించడానికి, ఆయన చేసే పనులను అభినందించడానికి సినిమాలోని పాత్రతో ముడిపెట్టాల్సిన అవసరం లేదు” అని చెప్పారు.సోనమ్ వాంగ్‌చుక్ రెండు వారాలకుపైగా దిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద నిరాహార దీక్ష చేస్తున్న విషయం తెలిసిందే. ప్రవేశ పరీక్షల నిర్వహణలో లోపాలకు బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలనే డిమాండ్‌తో ఆయన దీక్షను ప్రారంభించారు. ఆయన ఆరోగ్యంపై ఆమిర్ ఖాన్ ఆందోళన వ్యక్తం చేశారు.

# యశ్‌కు కూడా పెళ్లి అయిందిగా: కియారాపై ట్రోల్స్.. నటుడి పోస్ట్



గీతూ మోహన్‌దాస్ దర్శకత్వంలో యశ్ కథానాయకుడిగా నటిస్తున్న చిత్రం ‘టాక్సిక్: ఏ ఫెయిరీ టేల్ ఫర్ గ్రోన్-అప్స్’ . ఇందులోని ‘తబాహి’ వీడియో పాటపై ట్రోల్స్ వచ్చాయి. యశ్, కియారా మధ్య ఉన్న రొమాంటిక్ సన్నివేశాలపై నెటిజన్లు భిన్నంగా స్పందిస్తున్నారు. యశ్‌ను ప్రశంసిస్తూ.. కియారాను విమర్శించడంపై ‘టాక్సిక్’లో నటిస్తోన్న బ్రిటిష్ నటుడు బెనెడిక్ట్ ఆగ్రహం వ్యక్తం చేశారు. “యశ్ అద్భుతంగా కనిపించాడంటూ కామెంట్ సెక్షన్‌లో ఫైర్ ఎమోజీలతో నెటిజన్లు ప్రశంసలు కురిపిస్తున్నారు. కానీ కియారా విషయానికి వస్తే, ఆమెను దారుణంగా ట్రోల్ చేస్తున్నారు. ‘పెళ్లి అయ్యాక కూడా ఇలాంటి సన్నివేశాల్లో నటించడం అవసరమా’ అని మాట్లాడుతున్నారు. ఇది ఎంతవరకు సమంజసం?. యశ్‌కు కూడా పెళ్లయింది.. ఇద్దరు పిల్లలు ఉన్నారు. కేవలం నటీమణులపైనే ఎందుకు ఇంత దారుణంగా ట్రోలింగ్ జరుగుతోంది? వాస్తవాన్ని గ్రహించండి. వారు నటీనటులు. స్క్రీన్‌పై పాత్రలను పండించడం, కథకు తగ్గట్టుగా నటించడమే వారి పని” అని అన్నారు.

Printed, Published & Owned by Boda prakash s/o krishna h.no 3-2 satyanarayana puram Edulapuram khammam rural Telanagana 507003 , Printed at Maddineni Nageshwara Rao , H.NO 1-17 18 , Svn Colony, Edulapuram, khammam rural Telanagana 507003, EDITOR : Boda prakash PH : 9000005078 & 9133935333 , RNI. NO TGTEL/26/A0372. EMAIL: manamahati@gmail.com